# విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## బక్రీద్ సెలవు 27న కాదు...28కి మార్పు



అమరావతి,మే21 : ముస్లిం లు భక్తిశ్రద్ధలతో జరుపుకునే బక్రీద్ పండగ సెలవు దినాన్ని మారుస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముందుగా ప్రకటించిన మే 27న కాకుండా మే 28వ తేదీన ఈ బక్రీద్ సెలవు దినంగా ఉంటుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు ఈ మార్పు వర్తిస్తుందని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. గతంలో ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన వార్షిక క్యాలెండర్ ప్రకారం.. మే 27వ తేదీ బక్రీద్ సెలవుగా ప్రకటించారు. అయితే చంద్రదర్శనం ఆధారంగా పండుగ తేదీ మారింది. దాంతో సెలవు రోజును కూడా మార్చాలని ఏప రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముఖ్య కార్య నిర్వాహణాధికారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వక్ఫ్ బోర్డు సీఈవో చేసిన విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలించింది. అనంతరం సెలవును మే 28కి మారుస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జోవో జారీ చేశారు.


సంపుటి : 14 • సంచిక : 127 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi శుక్రవారం 22 మే 2026 • పేజీలు : 8 • వెల 2/-


## ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

- భారీగా పెరిగిన సైనిక వ్యయం
- సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు అంచనా



వాషింగ్టన్,మే21 **చట్టం న్యూస్:** ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది. ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ. 2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా ఇరాన్ పై దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో అమెరికాకు చెందిన సుమారు 42 అత్యాధునిక యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ

మిగతా 2వ పేజీలో..

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

### విదేశీ ప్రతినిధులకు విలువైన కానుకలు అందచేత

**న్యూఢిల్లీ,మే21 చట్టం న్యూస్:** ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా సిల్క్ శాలువాను బహుకరించారు. తెల్లని పాలరాయితో తయారుచేసిన ఈ బాక్స్‌పై లాపిస్ లాజులి, టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ పె÷-టటె లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గో÷-డలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపూర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను



ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు

మిగతా 2వ పేజీలో..

## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

### ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి యోగం



**చెన్నై,మే21 చట్టం న్యూస్:** తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే పార్టీ అధినేత విజయ్ తన కేబినెట్‌ను విస్తరించారు. కొత్తగా 23 మంది ఎమ్మెల్యేలు నేడు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. 21 మంది టీవీకే ఎమ్మెల్యేలతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం, తనకు మద్దతిచ్చిన కాంగ్రెస్‌తో పాటు

మిగతా 2వ పేజీలో..

## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

### ముందు జాగ్రత్తలు ప్రకటించిన కేంద్రం



న్యూఢిల్లీ,మే21 **చట్టం న్యూస్:** ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందుజాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో కేంద్రం

మిగతా 2వ పేజీలో..

# ఎపిలో భారీ పెట్టుబడులపై బాబు ఫోకస్

- ఒప్పంద ప్రాజెక్టులు త్వరగా పూర్తి కావాలి
- వాటికి అవసరమైన చర్యలు తీసుకోవాలి
- మంత్రుల కమిటీతో భేటీలో సిఎం సూచనలు



**అమరావతి,మే21 చట్టం న్యూస్:** విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు, రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ)లో ఆమోదించిన ప్రాజెక్టులపై మంత్రుల కమిటీతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. నారా లోకేశ్ నేతృత్వంలోని కమిటీకి ఎంవోయూలు, ప్రాజెక్టుల పురోగతిపై సీఎం దిశానిర్దేశం చేశారు. ఎస్ఐపీబీ ద్వారా ఇప్పటికి రూ. 11.47 లక్షల కోట్ల పెట్టుబడులతో 282 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామని చంద్రబాబు గుర్తుచేశారు. వీటిలో 114 ప్రాజెక్టులు గ్రౌండ్ అయినట్టు సీఎంకు మంత్రుల కమిటీ ఛైర్మన్ నారా లోకేశ్ వివరించారు. భాగస్వామ్య సదస్సులో ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులకు అనుమతులు, భూ కేటాయింపులతో పాటు మిగిలిన ప్రాజెక్టులు గ్రౌండింగ్‌కు వెళ్లేలా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి ఇవి కీలక మైలురాళ్లుగా

మిగతా 4వ పేజీలో..

## పాక్‌లోనే పహల్గాం దాడికి పథకం

### ఎన్ఐఎ ఛార్జ్‌షీట్‌లో సంచలన విషయాలు

**న్యూఢిల్లీ,మే21 చట్టం న్యూస్:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఉగ్రదాడికి సంబంధించి.. వ్యూహా రచన, పథకం అమలు అంతా పాకిస్థాన్ కేంద్రంగానే సాగిందనేందుకు బలమైన సాక్ష్యాలతో ఎన్ఐఏ బహిర్గతం చేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ఈ దాడికి తామే బాధ్యులమంటూ లష్కరే తోయ్యిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెంట్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ దాడికి వ్యూహా రచన నుంచి టీఆర్ఎఫ్ చేసిన ఈ ప్రకటన వరకు అంతా పాకిస్థాన్‌లోనే జరిగిందని వివరించింది. అందుకు సంబంధించిన ఫోన్ కాల్స్, ఐపీ అడ్రాస్ తదితర అంశాలను ఈ ఛార్జిషీట్‌లో ఎన్ఐఏ పొందుపరిచింది. ఈ ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులు ఫైజల్ జాట్ అలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ అలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్ఘానీల ఐపీ అడ్రస్, ఫోన్ నెంబర్లతోపాటు ఇతర ఆధారాలన్నీ పాక్‌లోని ఈ దాడి వెనుక సూత్రధారులతో వీరికి సంబంధాలు ఉన్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. సైనిక బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ మహాదేవ్'లో ఈ ముగ్గురు ఉగ్రదాలను కాల్చి చంపాయి. వారి నుంచి

మిగతా 2వ పేజీలో..

## చంద్రగిరి మండలంలో అర్ధరాత్రి ఏనుగుల బీభత్సం

**తిరుపతి,మే21 చట్టం న్యూస్:** తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం రంగంపేట దగ్గర నాగపట్ల ప్రాంతం, రాగిమానుగుంటలో ఏనుగుల గుంపు బుధవారం రాత్రి బీభత్సం సృష్టించాయి. అర్ధరాత్రి మామిడి తోటలోకి వచ్చిన ఏనుగుల గుంపు పంట పొలాలపై దాడి చేసి పూర్తిగా ధ్వంసం

మిగతా 2వ పేజీలో..



## రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు

### అధికారులతో గవ్నర్ మల్హోత్రా మంతనాలు



**ముంబయి,మే21చట్టం న్యూస్ :** రూపాయి విలువను స్థిరీకరించడానికి, వడ్డీ రేట్ల పెంపుతో సహా అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) పరిశీలిస్తోందని సంబంధిత అధికారులను ఉద్దేశించి 'బ్లూమ్‌బెర్గ్' గురువారం ఒక నివేదికలో వెల్లడించింది. రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు గవర్నర్ సంజయ్ మల్హోత్రాతో సహా ఆర్‌బీఐ ఉన్నతాధికారులు వరుస అంతర్గత సమావేశాలు నిర్వహించినట్లు ఈ నివేదిక పేర్కొంది. గడిచిన బుధవారం నాటి ట్రేడింగ్‌లో రూపాయి అంతర్గతంగా 96.95 వద్ద రికార్డు స్థాయి కనిష్టానికి పడిపోయింది. ఆ తర్వాత కోలుకుని డాలర్‌తో పోలిస్తే 96.86 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ బలంగా ఉండటం, ముడి చమురు ధరలు అధికంగా కొనసాగడంతో డాలర్లకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. ఈ పరిణామాల వల్లే రూపాయి విలువ చారిత్రక కనిష్ట స్థాయికి పడిపోయి, కొత్త ముగింపు రికార్డును నమోదు చేసింది. అయితే,

మిగతా 2వ పేజీలో..

## తిరుమలలో పెరిగిన రద్దీ

### వేసవి సెలవులతో భక్తుల రాక

### దర్శనానికి 24గంటలకు పైగా సమయం



తిరుమల,మే21**చట్టం న్యూస్** :వేసవి సెలవుల నేపథ్యంలో తిరుమలలో రద్దీ పెరుగుతోంది. శ్రీవారి దర్శనానికి కనీసం 24 గంటలపైగా సమయం పడుతోంది. శ్రీవారి దర్శనానికి గురువారం కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. దీంతో భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్2, నారాయణగిరి షెడ్స్ నిండిపోయి రింగ్

మిగతా 2వ పేజీలో..

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

### కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి రాక

### పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు సురేఖ, శ్రీధర్ బాబు




కాళేశ్వరం,మే21 **చట్టం న్యూస్:** సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు

మిగతా 2వ పేజీలో..

# హైబ్రిడ్ విధానంలో టిడిపి మహానాడు

**19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం**

**టిడిపి అధినేత చంద్రబాబు వెల్లడి**



అమరావతి,మే21 : హైబ్రిడ్ విధానంలో నిర్వహించే మహానాడును విజయవంతం చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సమావేశం ముగిసింది. మహానాడు నిర్వహణ ప్రధాన అజెండాగా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కార్యకర్తే అధినేత అనేది మహానాడులో వినిపించాలన్నారు. మహిళలకు తెలుగుదేశం ఇస్తున్న ప్రాధాన్యం మహానాడు వేదికగా అందరికీ అర్థమయ్యేలా చాటాలని సూచించారు. సంప్రదాయ ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు పార్టీ ఆవిర్భావం నుంచీ వెన్నుదన్నుగా ఉన్నారని చెప్పారు. బీసీల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందనే సందేశం స్పష్టంగా వెళ్లాలని నేతలకు తెలిపారు. రోజూ ఉదయం 9 గంటల నుంచే 2 రోజుల మహానాడు ప్రారంభిద్దామన్నారు. మండల స్థాయిలో నిర్వహిద్దామనే ప్రతిపాదనపైనా చర్చ జరగాలన్నారు. క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మహానాడులో ప్రవేశపెట్టే 19 తీర్మానాలకు పొలిట్ బ్యూరో ఆమోదం తెలిపింది. సమయపాలన పాటించాలని.. ప్రతి వక్తా తమకు కేటయించిన అంశంలో నిష్ణాతుడై సమయపాలన పాటిస్తూ విషయం సూటిగా చెప్పాలని ఆదేశించారు. మహానాడులో ప్రవేశపెట్టే తీర్మానాలపై సీఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు.

## ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

మొదటి పేజి తరువాయి..

నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్ తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ ÷టైర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ ÷టైర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. శత్రువుల దాడిలో ఏడు కెసి-135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు, ఒక ఇ-3 సెంట్రీ అవాక్స్ (ఎడబ్ల్యుఎసిఎస్), నిఘా విమానం, రెండు ప్రత్యేక ఆపరేషన్ల విమానాలు, ఒక హెచ్‌హెచ్-60డబ్ల్యూ రెస్క్యూ హెలికాప్టర్ దెబ్బతిన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. యుఎస్ కాంగ్రెస్, కమిటీలకు విధానపరమైన, చట్టపరమైన విశ్లేషణను అందించే సిఆర్ ఎస్, రక్షణ శాఖ, యుఎస్ సెంట్రల్ కమాండ్ వార్తా నివేదికలు, ప్రకటనలను పరిశీలించడం ద్వారా ఈ నష్టాలను అంచనా వేసింది. అమెరికా రక్షణ శాఖ ఇప్పటివరకు అధికారికంగా నష్టాల పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, దెబ్బతిన్న యుద్ధ పరికరాల మరమ్మతులు, పునరుద్ధరణ ఖర్చులు ఊహించిన దానికంటే విపరీతంగా పెరిగాయని పెంటగాన్ తాత్కాలిక కాంప్ట్రోలర్ జూల్స్ డబ్ల్యు హర్స్ట్ ఎఎ ప్రతినిధుల సభలో అంగీకరించిన సంగతి తెలిసిందే.

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

మొదటి పేజి తరువాయి..

రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

## విజయ్ కేబినేట్‌లో కొత్తగా 23మందికి చోటు

మొదటి పేజి తరువాయి..

ఐయూఎమ్ఎల్, వీసీకే పార్టీలకు కూడా సీఎం విజయ్ కేబినెట్ బెర్తు ఆఫర్ చేశారు. అయితే, మరికొంతకాలం తరువాత ఐయూఎమ్ఎల్, వీసీకేలు కేబినెట్‌లో చేరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీపీఐ, సీపీఎంలను కూడా సీఎం విజయ్ మంత్రివర్గంలోకి ఆహ్వానించినట్టు మంత్రి ఆధవ్ అర్జున తెలిపారు. వీసీకే చీఫ్ తోల్ తిరుమావళన్ మంత్రివర్గంలో చేరాలని తాము ఆశిస్తున్నట్టు కూడా పేర్కొన్నారు. మే 10న జరిగిన ప్రమాణస్వీకారంలో విజయ్‌తో పాటు 9 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇక తమిళనాడు కేబినెట్‌లో గరిష్ఠంగా 35 మంది మంత్రులకు అవకాశం ఉంది. తాజాగా 23 ఎమ్మెల్యేలు మంత్రులుగా చేరడంతో మంత్రి వర్గం సంఖ్య 32కు చేరింది. దీంతో, మరో ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో చోటుదక్కే ఛాన్స్ ఉంది.

## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

మొదటి పేజి తరువాయి..

అప్రమత్త చర్యలు ప్రారంభించింది. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్, అనుమానితులను క్వారంటైన్‌లో ఉంచడం, ప్రత్యేక పరీక్షా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై రాష్ట్రాలకు వివరణాత్మక మార్గదర్శకాలు పంపింది. అదేవిధంగా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించింది. గతంలో అంటువ్యాధుల సమయంలో అమలు చేసిన విధానాలను మళ్లీ కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది.

ప్రస్తుతం ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది. అక్కడ అనేక కేసులు నమోదయ్యాయి. కాంగోతో పాటు ఉగాండా, కెన్యా వంటి పొరుగు దేశాలకు కూడా వైరస్ వ్యాపించినట్లు సమాచారం. వందలాది మంది అనుమానిత లక్షణాలతో వైద్య పర్యవేక్షణలో ఉన్నారు.

## చంద్రగిరి మండలంలో అర్ధరాత్రి ఏనుగుల బీభత్సం

మొదటి పేజి తరువాయి..

చేసాయి. ఏనుగుల గుంపు గ్రామ పరిసరాల్లోకి చొరబడి, అర్ధరాత్రి ఏనుగులు పంట పొలాల్లో భీకర శబ్దాలతో గీంకరిస్తుండగా, గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రైతుల మామిడి తోట, ఫెన్సింగ్ కూసాలు, నీటి పైపులను ఏనుగులు పూర్తిగా ధ్వంసం చేసాయి. మూడు రోజులుగా నాగపట్లలోనే గజరాజులు చేరినట్లు రైతులు అనుమానిస్తున్నారు. వెంటనే ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులకు గ్రామస్తులు తెలియజేశారు. అటవీశాఖ అధికారులు ఏనుగుల అటవీప్రాంతంలోకి తరిమేందుకు, బాణా సంచా పేలుస్తూ, డప్పు శబ్దాలతో ప్రయత్నించారు.

పంట నష్టం తప్ప ఎటువంటి ప్రమాదం జరగలేదు. గ్రామస్తులు రాత్రిపూట బయటకు రాకూడదని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు అటవీశాఖ అధికారులు తెలియజేసారు.

# ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

మొదటి పేజి తరువాయి..

తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న



ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం. ఆది పుష్కరాల్లో నది స్నానం ఆచరించటం.. పితృతర్పణాలు ఇవ్వడం ఎలా ఫలితాలొస్తాయో.. అంత్య పుష్కర సమయంలోనూ ఆయా కార్యక్రమాలతో అవే ఫలితాలుంటాయని పండితులు చెబుతున్నారు.

# పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు

**కర్నూలు, చట్టం న్యూస్ (21 మే 2026):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, బి. లీలా వెంకట శేషాద్రి సూచనల మేరకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ శివరామచంద్రరావు మరియు జాగృతి యూనిట్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పెద్దపాడు నందు గల దామోదరం సంజీవయ్య బాల సదన్ నందు పోక్సో యాక్ట్ పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. శివ రామ చంద్ర రావు మాట్లాడుతూ జాగృతి పథకం 2025 కింద "సురక్షిత బచ్పన్- సురక్షిత్ భవిష్య" పై అవగాహన కల్పించారు. అక్కడి గల పిల్లలకు పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012 ప్రకారం పిల్లల పై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. 18 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడ కుండా ఈ పోక్సో యాక్ట్ ఉపయోగ పడు తుందని తెలిపారు.ఈ పోక్సో కేసుల ను త్వరిత గతిన పరిష్కరించేశీదుకు ప్రత్యేక కోర్ట్ కలదని తెలిపారు. పిల్లలకు ఏదయినా సమస్య వస్తే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కాల్ చేస్తే వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం జాగృతి యూనిట్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్. 1098,మహిళా హెల్ప్ లైన్ నెంబర్. 181,పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్. 112



ల గురించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు వివరించారు. ఈ సదస్సు లో ఐ సి డి యస్ అధికారులు, జాగృతి యూనిట్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, న్యాయవాది సుదీప్ పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల సమస్యలపై క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించాలి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ మే 21,( చట్టం బ్యూరో) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వార్డు సభ్యుల సమస్యలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించాలని తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో నాలుగు రాష్ట్రాలలో వార్డు సభ్యులకు వేతనాలు , గౌరవభృతి అమలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో కూడా నిరంతరం వార్డు సమస్యలలో భాగమై పనిచేస్తున్న వార్డు సభ్యులకు కూడా ఆ విధంగా అమలు చేయాలని కోరారు. వార్డు



సభ్యులకు ప్రత్యేక ఇన్సూరెన్సులు కల్పించాలని వార్డు సభ్యులకు గౌరవ వేతనం అమలు చేయాలని క్యాబినెట్లో చర్చించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర నాయకులు ,నాగుల సాంబయ్య గౌడ్, తిరుమల, జ్యోతి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.



**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం 21/మే/ :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ పరిధి కేసముద్రం (విలేజ్) లో కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్(వై) కత్తెర శాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కీర్తి సురేందర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్,మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్, ఇందిరమ్మ కమిటీ నెంబర్ సొసకండ్ల సుభాష్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ గుండు లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండాలలక్ష్మణ్,గుబ వెంకన్న, కీర్తి సంపత్,బైరు వెంకటేశ్వర్లు, కీర్తి సారయ్య, ఎస్.కె యాకుబి,ఉల్లి వెంకటేశ్వర్లు,గుండు సాయిలు, కొలిపాక శ్రీనివాస్, లక్కాకుల సత్యనారాయణ, దీకొండ యాదగిరి తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించారు.

## ప్రమాదవశాత్తు రైతుల వడ్లు కల్లాల మీదనే బుగ్గిపాలు

**మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన సిపిఐ నాయకులు చొప్పరి శేఖర్ మరియు గ్రామ రైతులు.**





**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్/కేసముద్రం/ 21 /మే :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన రైతులకు తీరని శోకం మిగిలింది కల్లాల మీదనే వడ్లు బొగ్గులుగా మిగిలి బుగ్గి పాలయ్యాయి వివరాల్లోకి వెళితే ప్రమాదవశాత్తు జరిగినటువంటి ఈ పరిణామం రైతులను కంటతడి పెట్టించింది ఆగ్గి గా మిగిలిన అయినటువంటి పంట చేను చేతులకు వచ్చినటువంటి వడ్లు మరియు పశుగ్రాసము సైతం బుగ్గిపాలాయ్ బొగ్గుగా మిగిలాయి ఇలాంటి ఈ ఘటన చోటు చేసుకున్న ఈ పరిణామములు అధికారులు ప్రభుత్వం రైతును ఆదుకోవాల్సిన బాధ్యత వారు ఎంక్వయిరీ చేసి ప్రభుత్వ నుంచి వచ్చేటువంటి కొంత నష్టపరిహారం అయినా కూడా ఆశించేటువంటి రైతులు ఉన్నారని అధికారులకు మరియు ప్రభుత్వానికి తెలియజేస్తూ విలపించారు.

## నూతన ఎమ్మార్వో శ్రీనివాస్ ను కలిసిన యువ నాయకులు సింగిరెడ్డి బాలమల్లు

**బోయిన్ పల్లి మండలం /మే 21 ,(చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండల నూతన ఎమ్మార్వో శ్రీనివాస్ ను యువ నాయకులు సింగిరెడ్డి బాలమల్లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు ఉన్నారు.



## పాక్‌లోనే పహల్గాం దాడికి పథకం

మొదటి పేజి తరువాయి..

మొబైళ్లు స్వాధీనం చేసుకున్నాయి. అవి పాక్‌లోనే కొనుగోలు చేసినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ మొబైల్ ఫోన్లు.. లాహోర్, కరాచీలో కొనుగోలు చేసినట్లు గుర్తించాయి. 2025, ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలోకి ఉగ్రవాదులు ప్రవేశించి.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మొత్తం 25 మంది మరణించారు. ఈ కాల్పుల ఘటనకు తామే బాధ్యులమని లష్కరే తోయ్యిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెంట్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) ప్రకటించింది. అది కూడా సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. దీనిపై అంతర్జాతీయంగా విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో టీఆర్ఎఫ్ వెనక్కి తగ్గింది. ఈ టీఆర్ఎఫ్ ప్రకటనపై కూడా ఎన్ఐఏ విచారణ జరిపింది. ఇవి కూడా పాకిస్థాన్ నుంచే వచ్చాయని వివరించింది. ఉగ్రదాడికి టీఆర్ఎఫ్‌కు చెందిన ఉగ్రవాది సైపుల్లా అలియాస్ సాదిజ్ జాట్ కీలక సూత్రధారి అని ఎన్ఐఏ స్పష్టం చేసింది. అతడి ఆదేశాల మేరకే తీవ్రవాదులు బైసరన్ లోయలో రెక్కి నిర్వహించారని తన ఛార్జిషీట్‌లో ఎన్ఐఏ వెల్లడించింది. ఈ దాడి జరిగిన రోజు.. ఆ తీవ్రవాదులతో సైపుల్లా నిరంతరం చర్చలు జరిపినట్లు గుర్తించామని ఎన్ఐఏ తెలిపింది. అంతేకాకుండా ఈ దాడి తర్వాత ఎలా తప్పించుకోవాలనే అంశాన్ని కూడా ఉగ్రవాదులకి సైపుల్లా వివరించినట్లు ఎన్ఐఏ తెలిపింది. అంశాలన్నీ ఎన్ఐఏ తన ఛార్జిషీట్‌లో పొందుపరిచింది. మరోవైపు ఈ పహల్గాం ఉగ్రదాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని పాక్ స్పష్టం చేసింది. భారత్ తమపై కావాలని ఆరోపణలు చేస్తుందంటూ ప్రపంచానికి పాక్ చాటే ప్రయత్నం చేసింది. కానీ అంత మందిని పొట్టనపెట్టుకున్న ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ ప్రమేయం ఉందని ఎన్ఐఏ తన దర్యాప్తులో నిగ్గు తేల్చింది.

## తిరుమలలో పెరిగిన రద్దీ

మొదటి పేజి తరువాయి..

రోడ్డులోని పాచికాల్వ గంగమ్మ ఆలయం వరకు క్యూలైన్లో సుమారు నాలుగు కిలోమీటర్లు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 24 గంటలపైగా సమయం పడుతోందని తితిదే ప్రకటించింది. రద్దీ నేపథ్యంలో సంయమనంతో శ్రీవారిని దర్శించుకోవాలని తితిదే భక్తులకు సూచిస్తోంది. మరోవైపు తితిదే ఆధ్వర్యంలో ముందస్తు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు, అన్నప్రసాద కేంద్రాలు, ప్రధాన రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, ఆలయ పరిసర ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులు ఎప్పటికప్పుడు అంచనా వేసి, అధికారులు అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్యూలైన్‌లో భక్తులకు తాగునీరు, పాలు, అన్న ప్రసాదాలు శ్రీవారి సేవకుల ద్వారా అందిస్తున్నారు. తితిదే యంత్రాంగం సమన్వయంతో భక్తులకు దర్శనం కల్పించేందుకు 24 గంటలూ ప్రత్యేకంగా దృష్టి సారించారు. పోలీసులు, తితిదే విజిలెన్స్ అధికారులు రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసి రద్దీని నియంత్రిస్తున్నారు. రద్దీ నేపథ్యంలో అధికారులు భక్తులను క్యూలైన్లలోకి అనుమతించడం లేదు.

## రూపాయి పతనంపై ఆర్‌బిఐ దిద్దుబాటు


మొదటి పేజి తరువాయి..

గురువారం ఉదయం ట్రేడింగ్‌లో రూపాయి తన సర్వకాలిక కనిష్ఠ ముగింపు స్థాయి నుండి 41 పైసలు పుంజుకుని అమెరికా డాలర్‌తో పోలిస్తే 96.45కు చేరుకుంది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్‌లో డాలర్‌తో పోలిస్తే రూపాయి 96.25 వద్ద బలంగా ప్రారంభమై, ఆ తర్వాత స్వల్పంగా తగ్గి 96.45 వద్ద ట్రేడయ్యింది. బుధవారం నాటి ముగింపు ధర 96.86తో పోలిస్తే ఇది 41 పైసల రికవరీని సూచిస్తోంది.

# బఫర్ జోన్‌లో కబ్జాకు పాల్పడుతున్న అంబర్పేట్ బిఆర్ఎస్ నాయకుడు

- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- ఓ పక్క సుందరీకరణ పనులు ఓ పక్క కబ్జాల పర్వం
- కలెక్టర్,హైడ్రా అధికారులకు ఫిర్యాదులు చేసిన కాంగ్రెస్ నాయకులు
- ఫిర్యాదు స్వీకరించడానికి జంకుతున్న అంబర్పేట్ తాహాషిల్దార్
- బఫర్ జోన్లో కబ్జాకు పాల్పడుతున్న సయ్యద్ అఫ్రోజ్ పటేల్ అతని అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హైద్రాబాద్ మే 21(చట్టం) :** ప్రభుత్వ భూముల పరిరక్షణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సర్కార్ గత ప్రభుత్వ హయాంలో ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు,నాళాలు,బఫర్ జోన్, ఎఫ్టిఎల్ భూములను తిరిగి కాపాడుతుంటె నగరం నడిబొడ్డున ఉన్న అంబర్పేట్ మూసి పరివాహక ప్రాంత పరిధిలోని బఫర్ జోన్ సర్వే నెంబర్ 25 భూమిలో బిఆర్ఎస్ నాయకుడు సయ్యద్ అఫ్రోచ్ పటేల్ కబ్జాలకు పాల్పడుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు బఫర్ జోన్ భూమిని కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు


To,
The District Collector,
Hyderabad District
Hyderabad, T.G.

Date: 16-05-2026

Respected Sir,

Sub: Complaint against Syed Afroz Patel and others illegal encroachment of the Moosi land in Town Sy.No.25 & 26 and construction of wall in Water Bodies & Bufer Zone Area of Moosi at 60' Wide Road near Dumping yard Beside New Muslim Grave yard as well as opposite side - Request to initiate legal proceedings - Reg.

I, Mohammed Hussam Uddin S/o. Mohammed Saber, R/o. H.No.2-3-663/A, Azad Ngaar, Amberpet, Hyderabad, would like to submit few lines for your kind consideration and immediate action.

That I am businessman and also doing social work and hails from a respectable family without having any questionable antecedents and leading a happy life and having name and fame in the society.

That Syed Afroz Patel and his henchmen illegally started encroachment of Water Bodies Zone annd Buffer Zone Lands and to grab it, they started installing readymade concentrate wall and constructing a compound wall, after knowing the same, I visited the spot, where I made enquires into the matter, then I came to know that the said persons are grabbing the lands [illegible] well that the said land pertains to Water Bodies Zone & [illegible], when I questioned them regarding their acts, they did not given any response.

[illegible] approached the concerned M.R.O. and reported the matter, but under the influence of Syed Afroz Patel, the said authority did not initiate any action in this matter, as such I am appraoching your goodself [illegible] legal remedy.

That on 15-05-2026 while I going from the said place, I got shocked to saw that the said persons again constructing a compound wall oppoiste to Muslim Grave yard lands pertains to Water Bodies Zone & Buffer zone, 60' wide road, immediately I rushed to before M.R.O. and intimated the said facts, upon which the authority has assured that they will take action and will stop the illegal work, but till date no action has been initiated and on the other hand, the said persons grabbing the lands for their wrongful loss.

Contd..2.

మహమ్మద్ ఉసాం ఉద్దీన్,మిర్జా అరీఫ్ బేగ్,షేక్ కరీంలు జిల్లా కలెక్టర్, హైడ్రా,స్థానిక రెవెన్యూ తాసిల్దార్ కు ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంబర్పేట్ మూసి పరవాహక ప్రాంతంలోని డంపింగ్ యార్డ్, ముస్లిం న్యూ గ్రేవి యార్డ్ ఎదురుగా గల సర్వే నెంబర్ 25 లో బఫర్ జోన్ భూమిని చెరబడుతున్న బిఆర్ఎస్ నాయకుడు అఫ్రోచ్ పటేల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేయడానికి వెలితే స్వీకరించడానికి అంబర్పేట్ తాహాషిల్దార్ జంకుతున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఓ పక్క మూసి సుందరీకరణ పనులు చేపడుతుంటే బిఆర్ఎస్ నాయకుడు వారి అనుచరులు మాత్రం కబ్జాలకు తెగబడటం రాత్రికి రాత్రి మట్టి కుప్పలు పోసి చదును చేసి ఫ్రీ కాస్ట్ వాల్ నిర్మాణానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. తాసిల్దార్ కార్యాలయానికి పూతవేటు దూరంలో ఉన్న అధికారులు మాత్రం తక్షణమే స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే అనేక చెరువులు, కుంటలు, నాళాలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ భూములు కబ్జాలకు గురైనట్టు వారు గుర్తు చేశారు. ధనార్జనే ధ్యేయంగా న్యూ గ్రేవియార్డ్ ను అడ్డుపెట్టుకొని బఫర్ జోన్ భూమిని కబ్జా చేస్తున్న బిఆర్ఎస్ నాయకుడు అఫ్రోజ్ పటేల్ పై భూ చట్టాలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

---------

# ఎర్ర శోభ యాదిలో కుటుంబ సభ్యులు...బంధువులు

## స్వర్గస్తులై సంవత్సరం దాటినా మృతురాలి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటున్న కుటుంబ సభ్యులు



**బోయినిపల్లి,మే21, (చట్టం న్యూస్) :** బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర శోభ గత ఏడాది క్రితం విద్యుదాఘాతం తో మృత్యు వాత పడ్డారు ఈ సందర్భంగా దివంగత శోభ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆమె యాదిలో...మమ్మల్ని విడిచి వెళ్లిన నేటికి సంవత్సరం దాటింది,కానీ ప్రతి రోజు నీ జ్ఞాపకాలే...మన జీవితంలో నిలిచిపోయిన క్షణాలను గుర్తు చేస్తుంది.నువు మాట్లాడుతున్న శబ్దం వినిపిస్తున్నట్లు, చిరునవ్వుతో ఎదురుగా కనిపిస్తున్నట్లు అనిపిస్తుంది.నువ్వు లేని లోటు మాటలకందని బాధను కలిగిస్తోంది, నీ సన్నిహిత్యం, నీ ఆదరణ ఇప్పుడు గుర్తుగా మాత్రమే మిగిలిపోయింది. మా గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయావు.ప్రతి శ్వాసలో నిన్ను తలుచుకుంటూ, నీ జ్ఞాపకాల్లో మునిగిపోయే రోజులు గడుస్తున్నాయి... అంటూ విలపిస్తున్నారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ నిన్ను ప్రేమతో, గౌరవంతో, అనురాగంతో స్మరిస్తున్నారు, నీ ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నామంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు..



**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మే 21 (చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మరియు ఫత్తేపురం గ్రామంలో గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బొమ్మనబోయిన వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేసిన సేవలను స్మరించుకున్నారు. యువతకు సాంకేతిక రంగాన్ని చేరువ చేసి దేశ పురోగతికి పునాది వేసిన నాయకుడిగా ఆయనను కొనియాడారు.
కార్యక్రమంలో సర్పంచులు కవిత బాలకృష్ణ, ఇట్టి మాధవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, ఏఎంసీ డైరెక్టర్లు అచ్చిరెడ్డి వెంకటాచారి, కాంగ్రెస్ మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష, కాంగ్రెస్ నాయకులు మిత్తింటి హరీష్, బసనబోయిన మహేష్ యాదవ్, గంధం సతీష్, పంజా కల్పన, చెవిటి సుధాకర్, ఇట్టే ప్రభాకర్ రెడ్డి, వెన్నం సోమిరెడ్డి, దేవేందర్ రాజు, నల్ల మాస సమ్మయ్య, ముద్ద మహబూబ్ రెడ్డి,అన్వేష్ గౌడ్, కొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు (22)న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ

- సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు
- జిల్లాలోని ప్రజలు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఐడీఓసీలో సమీక్ష సమావేశం





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/మే 21 ,(చట్టం బ్యూరో) :** ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22 వ తేదీన శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సభ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న జిల్లా స్థాయి సభ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాలపై విస్తృత అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడంతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టబోయే ప్రభుత్వ పథకాల గురించి తెలియజేయడం, తదితర అంశాలపై ఈ సభ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు నిర్వహించడంతో పాటు ప్రతీ వారం వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా స్థాయి సభ సిరిసిల్ల పట్టణ రగుడు సమీపంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నామని వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా 22 వ తేదీ సాయంత్రం 06.00 గంటలకు సిరిసిల్ల పట్టణం కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తరలిరావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీపీఆర్ఓ ఏడుకొండలు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో సీట్లు సాధించినా విద్యార్థులనీ అభినందించిన జిల్లా. ఎస్పీ. డా.శబరీష్ ...



**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మే 21 ( చట్టం న్యూస్ ) :** మహబూబా బాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో నీ సమత డిగ్రీ కళాశాల ఆవరణ లో న్యూ హరీష్ అకాడెమీ కోచింగ్ సెంటర్ లొ శిక్షణ తీసుకుని సీట్లు సాధించినా కెముడి. పార్ధన్ ధారావత్. అన్విత లని మహబూబాబాద్ జిల్లా. సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ డా.శబరీష్. షీల్డ్, శాలువ తో సత్కరించారు, దేశ వ్యాప్తంగా నిర్వహించిన జవహర్ నవోదయ ఎంట్రెన్స్ లో ఈ ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించడం,ఎంతో గర్వకారణం, ఇలా చిన్న వయసు నుంచే కాంపిటీటివ్ స్పిరిట్ ను అభివృద్ధి చేస్తూ ఉంటే ప్రతి విద్యార్థి జీవితం లో ప్రభుత్వ ఉద్యోగం సాధించటానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని, వారు తెలిపారు,అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రతిభ ను గుర్తించి వారికి తగిన శిక్షణ ఇచ్చి సీట్లు లభించేలా చేస్తున్న న్యూ హరీష్ అకాడెమీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు తండా.హరీష్ ను అభినందించారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తడగొండలో ఘనంగా రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి వేడుకలు..

అనంతరం కూలీలకు మజ్జిగ, పండ్ల పంపిణీ ;

**బోయిన్ పల్లి మండలం/ మే 21,( చట్టం బ్యూరో) :** రాజీవ్ గాంధీ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం: మండల అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్ గాంధీ గారిని స్మరిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తొలుత గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.





**రాజీవ్ గాంధీ కీర్తి అజరామరం:**

ఈ సందర్భంగా సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని సాంకేతిక రంగంలో ప్రపంచ దేశాల సరసన నిలబెట్టిన ఘనత రాజీవ్ గాంధీ గారికే దక్కుతుందని ఆయన కీర్తిని కొనియాడారు. దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి, త్యాగాలు వెలకట్టలేనివని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ వ్యవస్థ వల్లే నేడు గ్రామాల్లో అధికారం సామాన్యులకు చేరువైందని గుర్తు చేశారు.

**మజ్జిక పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు:**

అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా మండుటెండలో పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు నాయకులు వెళ్లారు. ఎండ తీవ్రత దృష్ట్యా కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. ఈ చిన్న సహాయం కూలీలకు ఎంతో ఊరటనిచ్చింది. సామాన్యుల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని సువీన్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ూవీజ ఛైర్మెన్ బోయిని ఎల్లేష్ యాదవ్ , వైస్ ఛైర్మెన్ వినోద్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, సర్పంచులు నల్ల మోహన్, జంగం అంజయ్య, డైరెక్టర్ బొంగోని వెంకటేష్, అద్దంకి రమేష్, శేఖర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు గుడి శ్రీనివాస్ రెడ్డి, ఎండి హుస్సేన్, మండల శ్రీను, ముచ్చ శేఖర్ రెడ్డి, బాబు, అనుపట్ల తిరుపతి రెడ్డి, జాగిరి శోభన్, జంగ సత్యం, నాగుల వంశీ,చేపూరి వెంకటేష్,దయ్యాల రాజశేఖర్, కొలుపుల ప్రవీణ్, మండల వరుణ్, మండల వంశీ, జాగిరి వెంకటేష్, కేశవ రెడ్డి, మండల నరేష్, దూస రాజశేఖర్, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బస్సు ఢీకొని వ్యక్తి మృతి





**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/మే 21 ,(చట్టం బ్యూరో) :** చొప్పదండి పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. మంచిర్యాల నుండి కరీంనగర్ వైపు వస్తున్న. టీఎస్ 02యు డి 7080 నెంబర్ గల ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుండి టీఎస్ 02 ఈఎన్ 5844 నెంబర్ గల బైక్ చొప్పదండి పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఢీకొనడంతో వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామానికి చెందిన సప్ప తిరుపతి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.

# క్రీడలతో శారీరక దారుఢ్యం..ఉల్లాసం

## ఎస్సై ఎస్.సందీప్




ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి చెస్, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ హాజరై మాట్లాడుతూ..క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడా కోటాలో ఉద్యోగాలు కూడా పొందవచ్చని విద్యార్థులకు సూచించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సూపరింటెండెంట్ రేగుల వెంకటేశం మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టణ ప్రాంత క్రీడ అయిన బ్యాడ్మింటన్ లో శిక్షణ పొందడం పట్ల ఆయన విద్యార్థులను అభినందించారు. గత 21 రోజులుగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ జగిత్యాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. శిక్షణ శిబిరంలో విద్యార్థులు నేర్చుకున్న నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోచ్, ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్యను ఎస్సై సందీప్, సూపరింటెండెంట్ వెంకటేశంలు అభినందించారు. ఈ పోటీలలో జక్కని గౌతమ్ కృష్ణ, కట్టెకోల హర్షిత్ లు ప్రథమ స్థానంలో నిలిచారు. వీరికి జగిత్యాల జిల్లా కేంద్రంలో బహుమతులు అందించనున్నట్లు రాజమల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఆఫీసర్ భగవాన్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఫిజికల్ డైరెక్టర్ బీరయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం గ్రామమునందు ఉచిత వైద్య శిబిరం



**నార్పల మే 21, (చట్టం) న్యూస్ :** నార్పల మండలం దుర్గం గ్రామంలోని ఆర్డిటి పాఠశాల ఆవరణంలో మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు ఆధ్వర్యంలో, కిమ్స్ సవేరా హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు బీపీ, షుగర్, టుడే ఎకో, ఈసీజీ మరియు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సాకే రామాంజనేయులు మాట్లాడుతూ, ఇటువంటి వైద్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం మరియు జాగ్రత్తల ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. అదేవిధంగా ఈ పరీక్షలన్నింటిని ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్నది కనుక మన గ్రామానికి వచ్చి మన పాఠశాలలో పరీక్షలు నిర్వహించినందుకు కిమ్స్ సవేరా ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, కార్డియాలజిస్ట్ డాక్టర్ నాగేష్, ఆప్తామాలజిస్ట్ డాక్టర్ ఇర్ఫాన్, మేనేజర్ అరీఫ్, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు చిన్న ఓబులేసు, నాగేష్, వెంకటమ్మ, కోడి మూర్తి, వెంకటేష్, నడిపి ఓబులేసు, పెద్దక్క ఓబులమ్మ పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.




# విలా సాగర్ లో నిబంధనలకు విరుద్ధంగా మట్టి అక్రమ రవాణా

## చోద్యం చూస్తూ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న అధికారులు

## మట్టి అక్రమ రవాణా కు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



**బోయిన్ పల్లి మండలం /మే 21,(చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండలం లోని విలాసాగర్ ఊర చెరువులో మట్టి రవాణాకు సంబంధించి పర్మిషన్ తీసుకొని అక్రమంగా పరిమితికి మించి మట్టి ని తీస్తూ నిబంధనల ను విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గురిజాల శ్రీధర్ తెలిపారు.అధికారులు అక్రమ మట్టి రవాణా ముఠా కు సహకరిస్తున్నారు అధికారులపై ముఠా పై చర్యలు తీసుకోవాలని తెలిపారు.చెరువులో మట్టి తీయటం వల్ల పర్యావరణ సమతుల్యత తీవ్రంగా దెబ్బతింటుందని అన్నారు. తక్షణమే విలాసాగర్ గ్రామ ప్రజలు అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసే విధంగా అడ్డు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రేవంత్ ఆలోచనకు తగ్గట్లుగా ఫ్యూచర్ సిటీ కదిలేనా ?

రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నరేళ్లు దాటింది. ఇక రేవంత్ రెడ్డికి ఉన్నది కేవలం రెండేళ్ల కాలం మాత్రమే. ఈ రెండేళ్లలో ఆయన అనుకున్న పనులు నెరవేరుస్తారా అన్నది అనుమానమే. ఎందుకంటే ఈ రెండున్నరేళ్లలో గట్టిగా ఒక నిర్మాణాత్మక పనికూడా చేపట్టలేదు. ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయాలేదు. ఎందుకంటే కేవలం సంక్షేమాలతో నెట్టుకు వస్తున్నారు. రేషన్ కార్డులు పెంచడం, సన్నబియ్యం ఇవ్వడం, రైతు భరోసా వేయడం వంటివన్నీ అభివృద్ధి కిందకు రావు. ఈ క్రమంలో ఆయన పెద్ద పనిని తలన పెట్టుకున్నారు. అదే ఫ్యూచర్ సిటీ. ఇప్పుడున్న హైదరాబాద్ ఇంతగా పెరగడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. మెల్లగా ఇది అల్లుకుంటూ పోవడం వల్ల పెరిగందే తప్ప రాత్రికి రాత్రి పెరగలేదు. చంద్రబాబు సైబరాబాద్‌కు బీజం వేసినా, ఇవాళ ఓఆర్ఆర్ వరకు నగరం విస్తరించడానికి దాదాపు రెండున్నర దశాబ్దాల కాలం పట్టింది. అందువల్ల ఒక సిటీని కట్టాలంటే అనుకున్నంత ఈజీగా అమాంతంగా కట్టలేం. అమరావతి కోసం నిధులు ఉండీ చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో జగన్ మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నారు. అమరావతి ఇప్పట్లో పూర్తి అయ్యేలా లేదు. పోలవరం కట్టడానికి దాదాపు 15 ఏళ్లు పట్టింది. నిధులు ఉండి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తే ప్రణాళికా బద్దంగా ముందుకు సాగవచ్చు. కానీ ఫ్యూచర్ సిటీ కోసం రూపాయి కూడా వెచ్చించడానికి లేదు. నిధుల లేమి రాష్ట్రాన్ని పట్టి పీడిస్తోంది. అక్కడ భూములు సేకరించి ఉన్నాయి కనుక ఫ్యూచర్ సిటీ కట్టేయలేం. కొన్ని కార్యాలయాలు తరలించినా, కొందరికి భూములు కేటాయించినా ఇది సాధ్యం అయ్యే పనికాదు. దీనికి తోడు కేవలం రెండంటే రెండేళ్ల కాలం మాత్రమే ఉంది. ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, నెట్ జీరో తరహాలో రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఇందులో ఎలాంటి రాజీ పడొద్దని కూడా చెప్పారు. ఈ మేరకు ప్రపంచస్థాయి నగరాలను అధ్యయనం చేసి ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని చేపట్టాలన్నారు. ఇప్పటికే అక్కడ ఓ ఈవెంట్ నిర్వహించి, పెట్టుబడిదారులను ఆహ్వానించినా, అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎలా అడుగు వేస్తారో అధికారుకలకు కూడా అర్థం కాదు. ఫ్యూచర్ సిటీలో భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు అంశాలపై ఎన్ని ఆదేశాలు జారీ చేసినా నిర్దిష్ట ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టుల కోసం 500 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. మౌలిక సదుపాయాల నిర్మాణం తర్వాతే భూ కేటాయింపులు జరపాలన్నారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకువచ్చేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను కూడా తీసుకొద్దామని, అవసరమైతే ప్రధాని నరేంద్రమోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామన్నారు. జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమల నిర్మాణం ప్రారంభించేలా నిబంధనలు రూపొందించాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించటం కోసం 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరిట ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలని, దీనికి లోగో, వెబ్‌సైట్ రూపొందిం చాలని ఆదేశించారు. పెట్టుబడులకు ముందుకొచ్చేవారికి ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను తీసుకురావాలని, గ్రూప్–1 స్థాయి అధికారులను నియమించాలన్నారు. ఇవన్నీ బాగానే ఉన్నా, అక్కడ మౌళిక వసతులు, ముఖ్యంగా రోడ్లు, నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సి ఉంటుంది. బుల్లెట్ ట్రెయిన్ ప్రాజెక్టు కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినా, అందుకు కేంద్రం త్వరగా నిధులు విడుదల చేయాల్సి ఉంది. 1500 ఎకరాల్లో డేటా సిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఫ్యూచర్ సిటీ దేనికి ప్రాధాన్యం అన్నది కూడా ముఖ్యమే. ఇప్పటికిప్పుడు అక్కడికి వెళ్లి ఉండలేం. అక్కడ ఎలాంటి మౌళిక వసతులు లేకుండా ఎవ్వరు కూడా ఉండలేరు. ఇది ఓరకంగా చెప్పాలంటే త్రిశంకు స్వర్గాన్ని సృష్టించడమే అవుతుంది. 2029లో జరిగే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రిగా ఉంటానని... పదిన్నరేళ్లు సీఎంగా పనిచేసి రికార్డు సృష్టిస్తానని రేవంత్‌రెడ్డి ఇటీవలే ప్రకటించారు.

బహుశా ఇదే ధీమాతో మరో పదేళ్లకు దీని గురించి ప్లాన్ వేసుకున్నారా అన్నది తెలియదు. ఒకవేళ సిఎం రేవంత్ రెడ్డిని ప్రజలు మరోమారు గెలిపించక పోతే ఫ్యూచర్ సిటీ ఫ్యూచర్ ఏంటన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా ఎవరు సిఎం అన్నది అప్పుడే నిర్ణయిస్తారు. ఒక్క వైఎస్ విషయంలో మాత్రమే రెండో ఆలోచన లేకుండా ఆయనను సిఎం చేశారు. అధిష్ఠానం ఎవరిని నిర్ణయిస్తే వారే ముఖ్యమంత్రి అని ప్రకటించడం కాంగ్రెస్ ఆనవాయితీ. దీనికి భిన్నంగా, వచ్చే ఎన్నికల తర్వాత కూడా తానే ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ప్రకటించుకున్నారు. ఆయన చేసిన ఈ ప్రకటన కొంతమంది కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడకపోవచ్చు. అయితే తనకు తాను ఇలా ప్రకటించుకున్నా, పరిస్థితులు మన చేతుల్లో లేవు. తమిళనాడు, కేరళ, బెంగాల్ పరిస్థితులు చూశాం. వచ్చే రెండేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. కొంతమంది మంత్రులు సమాంతర వ్యవస్థలను నడుపుతున్నారన్న విమర్శ ఉంది. కాబట్టి నిర్మాణాత్మక వైఖరి అవసరం. అందుకు అనుగుణంగా కార్యాచారణ కావాలి. ప్రజల్లో ఇమేజ్ సంపాదించాలి. ఇవన్నీ చేసి, మళ్లీ అధికారంలోకి వస్తేనే ఫ్యూచర్ సిటీపై ప్రభావం ఉంటుంది. లేకుంటే ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో ఇది మనుగడలోకి రావడం ముమ్మాటికీ సాధ్యం కాకపోవచ్చు.

# "దళితుల ఓట్లతో గెలిచి... దళితుల గొంతునే నొక్కేస్తున్న ప్రభుత్వం ఇది"

- దళిత ద్రోహి చంద్రబాబు నాయుడు
- శింగనమల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంత్రి ఆంజనేయులు



**నార్పల మే 21, (చట్టం) న్యూస్ :** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి చేసిన వ్యాఖ్యలను వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంత్రి ఆంజనేయులు మండిపడ్డారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి ముందుగా నియోజకవర్గ ప్రజల సమస్యలు చూసుకోవాలి. గ్రామాల్లో తాగునీరు లేదు... రోడ్లు గుంతలమయం... రైతులు కష్టాల్లో ఉన్నారు. ఇవన్నీ వదిలేసి జగన్‌పై విమర్శలు చేయడం ప్రజల దృష్టి మళ్లించే చౌకబారు రాజకీయమే" "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిగిపోయాయి. దళితులపై అన్యాయం జరుగుతున్నా టీడీపీకి చెందిన దళిత ఎమ్మెల్యేలు నోరు మెదపడం లేదు. పదవుల కోసం దళిత ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్నారు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజకీయ గౌరవం, సామాజిక భరోసా, ఆర్థిక అండ ఇచ్చి అగ్రస్థానంలో నిలబెట్టిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. అలాంటి నాయకుడిని విమర్శించే నైతిక అర్హత టీడీపీ నేతలకు లేదు" అని అన్నారు "ఎన్నికల సమయంలో దళితుల ఇళ్ల ముందు మోకాళ్లపై కూర్చునే చంద్రబాబు... అధికారంలోకి వచ్చాక అదే దళితుల హక్కులను కాలరాస్తాడు. అందుకే రాష్ట్ర ప్రజలు చంద్రబాబును దళిత ద్రోహిగా చూస్తున్నారు" అని మండిపడ్డారు.

"జగన్ పాలనలో ప్రతి పేదింటికి సంక్షేమం చేరింది. ఇప్పుడు మాత్రం పేదవాడి ఇంట్లో భయం, నిరాశ, మోసం మాత్రమే కనిపిస్తున్నాయి. హామీలు ఇచ్చి మోసం చేయడం... ప్రశ్నిస్తే కేసులు పెట్టడం కూటమి ప్రభుత్వ పాలనగా మారింది" అని విమర్శించారు. "జగన్ పేరు చెప్పుకుని రాజకీయ మైలేజ్ తెచ్చుకోవాలని చూసే నేతలు ముందుగా తమ స్థాయి ఏంటో తెలుసుకోవాలి. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు... సమయం వచ్చినప్పుడు గట్టి తీర్పు ఇస్తారు" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నార్పల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభుదాస్ గార్లదిన్నె ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నారాయణస్వామి బి కే ఎస్ జడ్పిటిసి భాస్కర్ వెంకటాపురం నాగేష్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

- కనీస వేతనాలు అమలుకు నిర్ణయం
- కేబినేట్ సబ్‌కమిటీ నిర్ణయాలకు ఆమోదం
- లబ్దిపొందనున్న 1.11 కోట్ల మంది కార్మికులు
- బండి తనయుడు భగీరథను పోలీసులే అరెస్ట్ చేశారు
- కెటిఆర్ ఇంకా ప్రభుత్వంలోనే ఉన్నాడన్న భ్రమలో ఉన్నారు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మే21 :** కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయా రని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్–1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్–2లో మున్సిపాలిటీలు, జోన్–3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుంద ని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ దిగిపోయి చాలా రోజులు అయ్యింది. పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదు?. కులగణన విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. తెలంగాణ నిర్ణయాన్ని ఉన్నత న్యాయస్థానం సమర్థించడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణలో జనగణనతో పాటు కులగణన చేసి అన్ని వివరాలు ప్రజల ముందుంచాం. 'జనగణనలో కులగణన' విషయంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచింది. మోదీ ప్రభుత్వం తక్షణమే జనగణనలో కులగణన చేర్చి బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలి' అని అన్నారు.

# చంద్రబాబు సిఎంగా ఉండడం ఎపి దురదృష్టం

- మావిగన్ పేరు చెబితే మూకుమ్మడి దాడులా
- ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు
- స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్న బాబు
- పెట్రో, డీజిల్ కొరతతోనూ ప్రజలకు చంద్రబాబు మోసం
- మీడియా సమావేశంలో మండిపడ్డ వైఎస్ జగన్

**అమరావతి,మే21 :** చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉండటం ఏపీ చేసుకున్న దురదృష్టమని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఏపీకి రాజధాని లేకుండా చేస్తున్నారని ఆరోపించారు.

మావిగన్ అంటే బాబుకు గుండె ఆగిపోయేలా ఉంది. చంద్రబాబు నిర్ణయాలతో భవిష్యత్‌లో కూడా రాజధాని లేకుండా చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు కారణంగా ఏపీ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇచ్చిన హామీలకు వెన్నుపోటు పొడిచారు. అమరావతిలో రోడ్లు, నీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకే రూ.2లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. ఆచరణ సాధ్యం కాదని తెలిసినా అమరావతిపై ముందుకు వెళ్తున్నారు. స్కామ్‌ల కోసమే చంద్రబాబు ముందుకెళ్తున్నారు. ఇప్పటికే అమరావతికి రూ.47,387 కోట్లు అప్పు చేశారు. ఖజానా నుంచి రూ.9200 కోట్లు ఖర్చు చేయబోతున్నారు. స్కామ్‌ల కోసం రాష్ట్ర ప్రజల వెన్ను విరుస్తున్నారు. ప్రశ్నిస్తే చంద్రబాబుకు బీపీ పెరుగుతోంది. రాష్ట్రానికి రాజధాని ఉండాలనే మావిగన్‌ను ప్రతిపాదించాం. రాష్ట్ర పరిస్థితుల దృష్ట్యా మావిగన్‌ను ప్రత్యామ్నాయంగా చూపించాం అన్నారు. అమరావతి అయితే జీరో నుంచి మొదలుపెట్టాలి. చంద్రబాబు స్కామ్‌ల కోసం ఏపీని ఇబ్బంది పెడుతున్నారు. ప్రజలకు కూడా మావిగన్‌కు మద్దతు పలికారు. అది తట్టుకోలేక చంద్రబాబు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. మంత్రులతో కూడా బూతులు మాట్లాడిస్తున్నారు. రూ.1200 కోట్లతో అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ ఉన్నా మళ్లీ అన్నీ కొత్తగా కడతానంటున్నారు. కొత్తగా నిర్మిస్తున్న 5 బిల్డింగ్‌ల నిర్మాణం పేరుతో చంద్రబాబు దోపిడీ చూస్తే ప్రజలు నివ్వెరపోతున్నారు. భవన డిజైన్లకే రూ.401 కోట్లు. ఈ ఐదు బిల్డింగులకు అయ్యే మొత్తం ఖర్చు రూ. 10,665 కోట్లు.. అంటే ప్రస్తుతం చదరపు అడుగుకు రూ.20,427?. వాటి ఫర్నీచర్, ఇంటీరియర్ ఇంకా అదనపు ఖర్చులన్నమాట.. అంటే చదరపు అడుగుకు రూ.30 వేలు దాటుతుందన్న మాట. మళ్లీ ఇవే నిర్మాణాలకు కొత్త టెండర్లు పిలిచారు.. కానీ, పాత వాళ్లకే ఇచ్చారు. ౯వ్‌స్టార్ హోటల్స్‌కు కూడా చదరపు అడుగు రూ.4,500 లోపే!. తెలంగాణలో రూ.615 కోట్లతో కేసీఆర్ సచివాలయం కట్టారు. మన సెక్రటేరియట్‌కు మాత్రం ఇంత ఖర్చా? ఎందుకు?. కొత్త అసెంబ్లీ, కొత్త హైకోర్టు అంటూ మళ్లీ భారీగా ఖర్చు చేయబోతున్నారు. ఇదంతా విచ్చలవిడిగా చేస్తున్న దోపిడీనే' అని తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా గత రెండేళ్లుగా తాము ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నిస్తున్నామని జగన్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌తో పాటు మొత్తం 143 హామీల అమలు గురించి ప్రజలు కూడా సమాధానం కోరుతున్నారని అన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టుకోలేదని జగన్ విమర్శించారు. 2014–19 మధ్య కాలంలో కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితులు లేకపోయినా, 2015 ఫిబ్రవరిలో లీటర్‌కు రూ.4 చొప్పున పెట్రోలు, డీజిల్‌పై అదనపు భారం మోపారని గుర్తు చేశారు. అయితే తమ ప్రభుత్వ హయాంలో కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు ఉన్నప్పటికీ, చంద్రబాబు పెంచిన దానికంటే కేవలం ఒక్క రూపాయి మాత్రమే అదనంగా పెంచామని జగన్ పేర్కొన్నారు. ఆ సమయంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ తీవ్ర విమర్శలు చేశారని అన్నారు.



ఎన్నికల ముందు అధికారంలోకి వస్తే పెట్రోలు, డీజిల్‌పై ఉన్న పన్నులను తగ్గించి ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని జగన్ గుర్తు చేశారు. అదే విషయాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరిచారని అన్నారు. ప్రస్తుతం పెట్రోలు, డీజిల్‌పై ఇప్పటికే రూ.4 వరకు అదనపు భారం పెరిగిందని ఆరోపించిన జగన్, చంద్రబాబు గతంలో చెప్పిన మాటల ప్రకారం ఇప్పుడు లీటర్‌కు కనీసం రూ.8 తగ్గించాలి కదా అని ప్రశ్నించారు. ఘాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన పెట్రోలు, డీజిల్ కొరతపై కూడా జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఏప్రిల్ చివరి వారంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెట్రోలు బంకుల వద్ద బారులు తీరారని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అవసరాలు తీర్చాల్సిన ముఖ్యమంత్రి, అమరావతి కాంట్రాక్టర్లకు రిటైల్ అవుట్‌లెట్ల నుంచి పెట్రోలు, డీజిల్ ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాయడం దారుణమని జగన్ వ్యాఖ్యానించారు. బల్క్‌లో డీజిల్ కొనుగోలు చేస్తే ధర రూ.150 పైగా ఉంటుందని, కానీ రిటైల్ ధర రూ.101 మాత్రమే ఉండటంతో కొందరికి లాభం చేకూర్చే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించిందని జగన్ తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్ల నుంచి కమర్షియల్ అవసరాలకు ఇంధనం వాడకూడదని కేంద్రం స్పష్టం చేస్తూ రాష్ట్రానికి లేఖ రాసిందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందించకుండా సంక్షోభ సమయంలో కూడా స్కామ్‌లకు పాల్పడుతున్నారని ప్రభుత్వం పై జగన్ విమర్శలు గుప్పించారు.

# ఎపిలో భారీ పెట్టుబడులుపై బాబు ఫోకస్

మొదటి పేజి తరువాయి..

నిలుస్తాయని సీఎం పేర్కొన్నారు. పెట్టుబడిదారులతో కుదిరిన ఒప్పందాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఎంఓయూలకు సంబంధించిన ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలని, అవసరమైన భూ కేటాయింపులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించారు. ప్రాజెక్టులు త్వరగా గ్రౌండింగ్ దశకు చేరి పరిశ్రమలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం మాత్రమే కాకుండా, అవి వేగంగా అమలై యువతకు ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం చేయడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి సీఎస్ సాయిప్రసాద్‌తో పాటు మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, బీసీ జనార్ధన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# లోన్ రికవరీ ఆడగాలకు కళ్లెం

## కొత్త నిబంధనలు ప్రతిపాదించిన ఆర్‌బిఐ

## కస్టమర్లను వేధించే చర్యలపై కఠిన ఆంక్షలు

**న్యూఢిల్లీ,మే21 :** రుణాలు తిరిగి చెల్లించని సందర్భంలో వాటిని వసూలు చేసే విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త ప్రతిపాదనలతో ముందుకొచ్చింది. లోన్ల రికవరీ పేరుతో కస్టమర్లను వేధించే బ్యాంకులకు అడ్డుకట్ట వేసేందుకు కఠిన నిబంధనలను ప్రతిపాదించింది. ఈమేరకు 'కండక్ట్ ఆఫ్ రెగ్యులేటెడ్ ఎంటిటీస్ ఇన్ రికవరీ ఆఫ్ లోన్స్ అండ్ ఎంగేజ్‌మెంట్ ఆఫ్ రికవరీ ఏజెంట్స్' పేరిట ముసాయిదా నిబంధనలను ప్రతిపాదించింది. దీనిపై మే 31 వరకు వాటాదారులు, ప్రజల అభిప్రాయాలను సేకరించనుంది. అక్టోబర్ 1 నుంచి ఈ నిబంధనలు అమలు చేయనుంది. వ్యక్తిగత, కారు, హోమ్‌లోన్ విషయంలో రుణగ్రహీత సకాలంలో తిరిగి చెల్లింపులు చేయనప్పుడు మొబైల్‌ఫోన్‌ను లాక్ చేయడం, దాని ఫీచర్లను నిలిపివేయడం వంటివి బ్యాంకులు చేయకూడదని పేర్కొంది. ఒకవేళ ఆ మొబైల్ ఫోన్ లేదా టాబ్లెట్‌ను కొనుగోలు చేయడానికి సదరు బ్యాంకే లోన్ ఇచ్చి ఉంటే, అప్పుడు మాత్రమే ఫోన్ ఫీచర్లను నిలిపివేసే హక్కు బ్యాంకుకు ఉంటుందని ఆర్‌బీఐ స్పష్టంచేసింది. అది కూడా సదరు లోన్ బకాయి పడి 90 రోజుల గడువు దాటి ఉండాలి. కస్టమర్‌లకు నోటీసులు ఇచ్చినా స్పందించని సందర్భాల్లోనే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఫోన్ బ్లాక్ చేసినప్పటికీ.. ఇంటర్నెట్, ఇన్‌కమింగ్ కాల్స్, అత్యవసర సేవలు, ప్రభుత్వ ఎమర్జెన్సీ అలర్టులు నిలిపివేయకూడదని పేర్కొంది.

ఒకవేళ కస్టమర్ తన బకాయిని చెల్లిస్తే గంటలోనే ఫోన్‌పై ఉన్న ఆంక్షలు తొలగించాలి. ఆలస్యమైతే గంటకు రూ.250 చొప్పున బ్యాంకే తిరిగి రుణగ్రహీతకు పరిహారంగా చెల్లించాల్సి ఉంటుంది. లోన్ రికవరీ కోసం బ్యాంక్ ఉద్యోగులు లేదా రికవరీ ఏజెంట్లు చేసే అన్ని కాల్స్ సమయం, నంబర్లను రికార్డ్ చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. అలాగే వారు చేసే ఆడియో, టెక్ట్స్ సంభాషణలను భద్రపరచాలని బ్యాంకులకు సూచించింది. రుణాల వసూళ్లలో లోన్ ఏజెంట్లు/ఉద్యోగులు అసభ్య పదజాలం, బెదిరింపులకు దిగడం వంటివి చేయకూడదని స్పష్టంచేసింది. కస్టమర్ల వ్యక్తిగత వివరాలు, ఆడియో/ వీడియో రికార్డులను సోషల్‌మీడియాలో పెట్టడం, సామాజిక మాధ్యమాల ద్వారా అసభ్యకర సందేశాలు పంపడం, కాల్స్ చేసి పదేపదే వేధించడం వంటివి చేయకూడదని ఆర్‌బీఐ ప్రతిపాదించింది.

# దోస్త్ మొదటి విడతలో సీటు పొందిన విద్యార్థులు విద్యార్థులు మే 23 లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలి

**మే 25 వరకు దోస్త్ రెండో విడత రిజిస్ట్రేషన్లు.**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 21 ,(చట్టం బ్యూరో) :** దోస్త్ మొదటి విడతలో సీట్ల కేటాయింపు పొందిన విద్యార్థులు తప్పనిసరిగా మే 23 లోగా ఆన్లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఎస్.ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) కరీంనగర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మరియు అడ్మిషన్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. సురేందర్ రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ దోస్త్ వ్యక్తిగత లాగిన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ ప్రక్రియ పూర్తి చేయకపోతే కేటాయించిన సీటు రద్దు అవుతుందని వారు తెలియజేశారు.

అదేవిధంగా దోస్త్ రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోందని, విద్యార్థులు మే 25 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ మే 26 వరకు కొనసాగుతుందని, మే 30న రెండో విడత సీట్ల కేటాయింపు జరుగుతుందని దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. రామకృష్ణ వివరించారు.

ఈ సందర్భంగా కళాశాలలో అందుబాటులో ఉన్న ఆధునిక మరియు ఉద్యోగోపయోగ కోర్సుల వివరాలను వెల్లడించారు. బీఎస్సీ హెల్త్ కేర్, బీకాం బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బి.ఎఫ్.ఎస్.ఐ), బీకాం రిటైల్ ఆపరేషన్స్ వంటి అధునాతన ఏఈడిపి కోర్సులు కళాశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.






అలాగే బీఎస్సీ ఫిజికల్ సైన్స్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీతో పాటు డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ వంటి ఆధునిక సబ్జెక్టులు బోధించబడుతున్నాయని పేర్కొన్నారు. బీఎస్సీ లైఫ్ సైన్స్‌లో బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీతో పాటు ఫుడ్ సైన్స్, మెడికల్ ఫిజియాలజీ, బయోకెమిస్ట్రీ, క్రాప్ ప్రొడక్షన్, ఫిషరీస్, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ వంటి సబ్జెక్టులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, ఫైనాన్స్, బిజినెస్ అనలిటిక్స్ కోర్సులు, బీబీఏ మరియు బీఏలో స్పెషల్ కోర్సు మరియు హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌తో పాటు కంప్యూటర్ అప్లికేషన్స్, జాగ్రఫీ, సైకాలజీ, జర్నలిజం వంటి మూక్స్ సబ్జెక్టులు బిఏ ఇంగ్లీష్ మరియు తెలుగు మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. విద్యార్థులు దోస్త్ ద్వారా ఎస్.ఆర్.ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరీంనగర్ (అటానమస్)లో ప్రవేశాలు పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక సిబ్బంది కోరారు.

# దూరదృష్టి గల నాయకుడు శ్రీ అనూప్ కుమార్ సత్పతికి ఘన వీడ్కోలు

ఉత్తర తూర్పు రైల్వే గోరఖ్‌పూర్‌లో ప్రధాన ప్రధాన ఆపరేషన్స్ మేనేజర్ (PCOM)గా, అదనంగా PCCM బాధ్యతలు నిర్వహించిన శ్రీ అనూప్ కుమార్ సత్పతికి బదిలీ సందర్భంగా ఘనంగా, హృదయపూర్వకంగా వీడ్కోలు పలికారు. ఆయన ఇప్పుడు దక్షిణ తూర్పు మధ్య రైల్వే రాయ్‌పూర్/బిలాస్‌పూర్‌లో ప్రధాన ప్రధాన భద్రతాధికారి (PCSO)గా బాధ్యతలు స్వీకరించనున్నారు.

1993 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (IRTS) అధికారి అయిన శ్రీ సత్పతి, తన చురుకైన నాయకత్వం, రాజీ పడని నిజాయితీ, కార్యనిర్వహణ నైపుణ్యం, ప్రజా కేంద్రిత పరిపాలనతో భారతీయ రైల్వేల అంతటా విశేష గౌరవం పొందారు. పలు రైల్వే జోన్లలో విశిష్ట సేవలు అందించిన ఆయన కెరీర్‌లో ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ (DRM)గా చేసిన సేవలు అత్యంత ప్రత్యేకమైన అధ్యాయంగా నిలిచాయి.






### "ప్రజల DRM"గా గుర్తింపు

వాల్తేరు డివిజన్ DRMగా ఉన్న సమయంలో శ్రీ సత్పతి పారదర్శక పరిపాలన, ఉద్యోగులకు అందుబాటులో ఉండటం, క్రమశిక్షణ మరియు బాధ్యతాయుత పాలనకు కట్టుబాటుతో "ప్రజల ఐ=వీ"గా పేరు పొందారు. కఠినమైన కానీ మానవీయ దృక్పథంతో పరిపాలన సాగిస్తూ నిజాయితీ, సామర్థ్యం, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సేవలకు ప్రాధాన్యత ఇచ్చారు.

అవినీతి, క్రమశిక్షణా లోపాలపై సున్నా సహనం పాటిస్తూ, జట్టు భావన, ఆవిష్కరణలు, ఉద్యోగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. ఆయన పరిపాలన నాలుగు ప్రధాన లక్ష్యాలపై ఆధారపడి సాగింది:

- వాల్తేరు డివిజన్ గౌరవం, ప్రతిష్ఠను కాపాడటం
- మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయడం
- ఉద్యోగుల సంక్షేమం, సంతృప్తిని నిర్ధారించడం ప్రయాణికులు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం

పెండింగ్‌లో ఉన్న అనేక పరిపాలనా నిర్ణయాలను ధైర్యంగా అమలు చేసిన ఆయన, అలసత్వం మరియు అసమర్థతపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఒత్తిడులు ఎదురైనా ప్రతి స్థాయిలో బాధ్యతాయుత వ్యవస్థను అమలు చేసి, రైల్వే ఆస్తుల రక్షణ, సేవల మెరుగుదల కోసం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

### వాల్తేరు డివిజన్‌లో చారిత్రాత్మక అభివృద్ధి

శ్రీ సత్పతి నాయకత్వంలో వాల్తేరు డివిజన్ ఆపరేషన్స్, మౌలిక వసతులు, భద్రత, ప్రయాణికుల సౌకర్యాలు, ఆస్తుల నిర్వహణ, ఆదాయ వృద్ధి వంటి అనేక రంగాల్లో అపూర్వ ప్రగతిని సాధించింది.

వాల్తేరు కాకుండా, దక్షిణ తూర్పు రైల్వే, దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే, నాగ్‌పూర్ డివిజన్, ఈస్టర్న్ రైల్వే, ఉత్తర తూర్పు రైల్వే వంటి పలు కీలక స్థానాల్లో కూడా ఆయన సేవలందించారు.

### మహాకుంభ్ 2025 నిర్వహణలో కీలక పాత్ర

ఉత్తర తూర్పు రైల్వే(రాజూవీగా ఆయన ఆపరేషన్ల సరళీకరణలో, భారీ రవాణా అవసరాల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభ్ 2025 సందర్భంగా 13,000 రైళ్ల ప్రణాళికను మించి 17,000కు పైగా రైళ్లను విజయవంతంగా నడిపించడం ఆయన నిర్వహణా సామర్థ్యానికి నిదర్శనం. అదనపు కోచ్‌లు, మెరుగైన టికెటింగ్ సదుపాయాలు, విస్తృత ప్రయాణికుల సౌకర్యాలు, బలమైన భద్రతా చర్యలు సమన్వయంతో అమలు అయ్యాయి.

### పురస్కారాలు

శ్రీ సత్పతి తన విశిష్ట సేవలకు గాను అనేక ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారు:
నేషనల్ అవార్డు (2000)
రైల్వే మంత్రిత్వ శాఖ అవార్డు (2002)

### ఘన వీడ్కోలు

గోరఖ్‌పూర్‌లో జరిగిన వీడ్కోలు కార్యక్రమం శ్రీ సత్పతికి అధికారులు, ఉద్యోగులు, రైల్వే వర్గాల్లో ఉన్న అపార గౌరవాన్ని ప్రతిబింబించింది. సహచరులు ఆయనను దూరదృష్టి గల పరిపాలకుడు, నిర్భయ నిర్ణయాధికారి, ఉద్యోగులు మరియు రైల్వే ప్రయోజనాలను ఎల్లప్పుడూ ముందుంచిన మానవతా నాయకుడిగా కొనియాడారు. దక్షిణ తూర్పు మధ్య రైల్వేలో ప్రధాన ప్రధాన భద్రతాధికారిగా కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీ అనూప్ కుమార్ సత్పతి, తన ఆవిష్కరణలు, పారదర్శకత, కార్యనిర్వహణ నైపుణ్యం, ప్రజాసేవతో దేశవ్యాప్తంగా రైల్వే సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తూనే ఉంటారు.

ప్రత్యేకంగా వాల్తేరు డివిజన్‌లో ఆయన చేసిన మార్పులు భారతీయ రైల్వే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి.

# వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

- **ధాన్యం కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం**
- **రైస్ మిల్లర్లు, దళారులు, అధికారుల కుమ్మక్కుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు**
- **తాలు--తరుగు పేరుతో రైతులను దోచుకుంటే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదు**
- **పరశురామ్ ఎడపల్లి, అధ్యక్షులు, బీజేపీ బోయినపల్లి మండల శాఖ ;**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 19,( చట్టం బ్యూరో)** భారతీయ జనతా పార్టీ బోయినపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ తహశీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల శాఖ అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు వ్యవస్థ పూర్తిగా గాడితప్పిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు. రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కల్లాల్లో పోసి నెల రోజులుగా ఎదురుచూస్తున్నా ఇప్పటికీ కొనుగోళ్లు పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రైస్ మిల్లర్లు, దళారులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. "తాలు--తరుగు" పేరుతో ప్రతి క్వింటాకు 6 నుంచి 8 కిలోల వరకు అక్రమ కోతలు విధిస్తూ రైతుల రక్తాన్ని పీలుస్తున్నారని మండిపడ్డారు.

చొప్పదండి ఎమ్మెల్యే "ఎక్కడా కోతలు లేవు" అంటూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని, కేవలం ప్రకటనలకే పరిమితమై రైతుల బాధలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

వెంటనే అధికారులు స్పందించి బోయినపల్లి మండలంలోని ప్రతి రైతు వద్ద నుంచి ఎలాంటి తరుగు కోతలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి భారీ ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మెరుపుల గంగాధర్ గౌడ్, రాజేంద్రప్రసాద్ , యువమోర్చా మండల అధ్యక్షులు మిరియాల శరత్ చంద్రారెడ్డి , సీనియర్ నాయకులు కొంకటి హరీష్, చిలుముల రమేష్ , బూత్ అధ్యక్షులు మధుకర్ , అనిల్, రజనీకాంత్, ప్రతాప్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనుమతి లేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయాలి.

- **ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి**
- **జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 21 ,(చట్టం బ్యూరో) :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం ఏడి మాధవి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ, కరీంనగర్ పట్టణంలో ఇటీవల అనేక పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రారంభమవుతున్న పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై భారీ ఫీజుల భారం మోపుతున్నాయని విమర్శించారు.




ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి, ప్రైవేట్ పాఠశాలల అక్రమ ఫీజు వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన విద్యను ప్రభుత్వం హామీ ఇవ్వాలన్నారు. అలాగే, ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న అక్రమ పాఠశాలలను వెంటనే గుర్తించి మూసివేయాలని కోరారు. అనుమతి లేని విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు పాటించని సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒక పాఠశాలకు ఉన్న అనుమతిని ఆధారంగా చేసుకుని అదే రిజిస్ట్రేషన్ పేరుతో వివిధ బ్రాంచీలు ప్రారంభిస్తున్న పరిస్థితి కరీంనగర్‌లో నెలకొన్నందున, అలాంటి బ్రాంచీలను తక్షణమే మూసివేయాలని అన్నారు.

అదేవిధంగా "కరికులం", "ఒలింపియాడ్", "వరల్డ్", "ఎక్స్‌ప్లోర్", "యూనివర్సల్" వంటి తోకపేర్లను నిబంధనలకు విరుద్ధంగా అనేక పాఠశాలలు ఉపయోగిస్తున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్పొరేట్ విద్యను నియంత్రిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ప్రస్తుతం ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థను ప్రోత్సహిస్తున్న పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కనిపిస్తోందని విమర్శించారు. ఇప్పటికే అనేక అక్రమ విద్యాసంస్థలు ప్రారంభమవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడి అరికట్టాలని అన్నారు.విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకుని అనుమతులేని పాఠశాలలను పర్యవేక్షించి వెంటనే మూసివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, సహాయ కార్యదర్శి బొగేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు రోహిత్, సందేశ్, సన్నీ, రాకేష్ ,మానస, నాయకులు రోహిత్, మనోజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

- **జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణమూర్తి.**
- **అర్పనపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన డీఈఓ.**
- **ప్రీ ప్రైమరీ, 8వ తరగతి నిర్వహణకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడి.**





**మహబూబాబాద్ జిల్లా చట్టం న్యూస్ న్యూస్/కేసముద్రం/ 21/మే :** జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల కోసం నాలుగు తరగతి గదులను త్వరితగతిన సిద్ధం చేయాలని,పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సత్యనారాయణమూర్తి సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలోని ఎం.పీ.యు.పీ.ఎస్. పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను గురువారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సత్యనారాయణమూర్తి కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఎం.పీ.యు.పీ.ఎస్. అర్పనపల్లి పాఠశాల యందు ప్రస్తుతం 1 నుండి 7వ తరగతి వరకు తరగతులు నిర్వహించబడుతున్నాయని, ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో ప్రీ ప్రైమరీతో పాటు 8వ తరగతి నిర్వహణ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని డిఇఓ సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి,కాంట్రాక్టర్ జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.


# ఎండ తీవ్రత ఎక్కువ ఉండడం వల్ల రైతులకు పలు సౌకర్యాలు కల్పించాలి.




**మహబూబాబాద్ జిల్లా చట్టంన్యూస్/కేసముద్రం/21/మే :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక హోదా కార్యదర్శి అమరలింగేశ్వర రావు కు ఏఐసిటియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరగడంతోపాటు వడ గాడ్పులు వస్తున్నందున వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం,కార్మికులకు, రైతులకు మజ్జిగ పోయాలని అదేవిధంగా వర్షాలు వచ్చేంతవరకు వ్యవసాయ మార్కెట్లో ఒక డాక్టర్ ఉండే విధంగా చేయాలని ఇంతే కాకుండా రాత్రింబవళ్లు త్రాగునీరు,క్లీనింగ్ వాటర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ యొక్క వినతిపత్రం ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం దృష్టికి,ప్రభుత్వం దృష్టికి,ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొస్తున్నామని ఆయన తెలియజేశారు. మార్కెట్ పాలకవర్గం వీటిని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈనాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వ్యవసాయ మార్కెట్ ఉద్యోగస్తులు గ్రేడర్ రాజా, సూపర్వైజర్ వివేక్ లు పాల్గొన్నారు.కార్మికుల నుండి రమణ బోయిన సురేష్, గుగులోత్ చిన్నరాజు,బెజ్జం ఐలయ్య, కస్తూరి వెంకన్న, జినుగుల పుల్లయ్య, బానోతు రాజా,తదితరులు పాల్గొన్నారు.

# చెక్కు ఉన్నదా..కాజేశారా..?

**కలెక్టర్ కు వినతిపత్రం**



**కొడిమ్యాల, మే 21(చట్టం) :** కొడిమ్యాల మండలం నుండి ఫాజుల్ నగర్ వరకు నీటి సరఫరా నిమిత్తం అప్పటి ప్రభుత్వము డి3 కెనాల్ నిర్మాణము కొరకు భూసేకరణ చేయడం జరిగింది. అందులో భాగంగా కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గంగాధర నారాయణ సర్వే నెంబర్ 802(నమిలికొండ పరిధి)లో తన భూమిని కోల్పోయాడు. దీనికి నష్టపరిహారంగా 2012 సంవత్సరంలో 34,125/–రూపాయల చెక్కును ప్రభుత్వం విడుదల చేసిందని ఈ చెక్కు కొరకై నారాయణ పలుమార్లు అధికారుల కార్యాలయం చుట్టూ తిరిగినా ఇవ్వలేదు. చివరికి నారాయణ అనారోగ్యంతో మరణించారు. అనంతరం బాధితుడి కుమారుడు గంగాధర శంకరయ్య డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ జత చేస్తూ మా తండ్రికి విడుదల చేసిన చెక్కు ఇవ్వాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్నాడు. అయినప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి ఫిర్యాదును కలెక్టర్ లాగిన్ ద్వారా ఆర్డీఓకు పంపించడం జరిగింది. ఈ విషయమై పలుమార్లు సెక్షన్ క్లర్కును కలిస్తే కాలయాపన చేస్తూ చెక్కు ఇవ్వడం లేదని, విడుదలైన చెక్కు అసలు అలాగే ఉన్నదా లేక ఎవరైనా కాజేశారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, కావున వెంటనే ఇట్టి సమస్యను విచారించి పరిష్కరించాలని కోరుతూ జగిత్యాల జిల్లా ఆర్టీఐ అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ గురువారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

# చట్టం సాహితీ లోకం

## భవ్యమైన పద్మం ( ఇష్టపదులు)



1.
మబ్బుపూపట్టు వగు మన దేశ జాతీయ
ప్రసూనంబు జనులకు ప్రమోదము నిచ్చుగా,
ముడుచుకొని తమి నందు
ముచ్చటగా మురియుచు
విచ్చుకొను కమలంబు వినుకెంపు రాకతో
హరి నాభి నందులో అవతరించె కమలము,
అంచగుట్టుపుజోదు ఆసనంబు పద్మము,
ఆసనంబు తామర అక్షధరుని పత్నికి,
వాణి సింహాసనము
వారిజంబు "కృష్ణా "!!


2.
బహుళ విధంబులైన ప్రతిభలను గుర్తించి,
ప్రభుత యిచ్చు గాదే పద్మ పవాడంబులు,
జలమును తాకకుండు
జలజ పత్రము రీతిc
మనిషి యుండవలెనుగ
మనసు శుభ్రత తోడ,
పద్మ విత్తనంబులు వపువు బరువును కుంచి,
హితము జేయు గాదే హృదయమునకు చక్కగ,
జీర్ణశక్తిని పెంచు శృంగంబు కాండంబు,
ఉన్నతికి కమలంబు చిన్నె గదా "కృష్ణా"!!

మబ్బుపూపట్టువు, తమ్మి, వారిజం, శృంగము = కమలం
ప్రసూనము = పూవు
తమి = చీకటి
వినుకెంపు = సూర్యుడు
అంచగుట్టుపుజోదు = బ్రహ్మ
అక్షధరుడు = విష్ణువు
పవాడము = పట్టము, బిరుదు
వపువు = శరీరము రి

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

# చట్టం సాహితీ లోకం

## "అమానవీయ సామాజిక దురాచారం "
## "నీటికి నివాసానికి దేవాలయాలకు అంటరానితనం"


FIG. 126.—Group of Paniyan men and children of Malabar. (Phot. Thurston.)

విశ్రాంత ప్రాచార్యులు,
సామాజిక విశ్లేషకులు, సేవకులు,నటులు..
-అంటరానితనం నేరం,ప్రాతిపదిక లేని కొలబద్ధ,
-శ్రామికులు, బద్ధకస్తులు ఇద్దరే సమాజంలో, నాణానికి రెండు గుర్తులు,
-మానవత్వం లేని రాక్షసులు,వెండి,బుల్లి తెరలు లేపారు,
-తోటి మానవుడిని మానవుడిగా చూడటం చేతకాని నీచులు, తుచ్ఛుళ్ళు, భ్రెస్టు,
-స్వప్రయోజనాల కోసం వర్గపోరాటం కోసం ఆరాటం,
-చేతివాటకంతో అర్థిక శక్తులు,
-వారసత్వం పేరిట కేంద్రీకరణ,
-అందానికి లేని అంటరానితనం,చుంబనానికి లేని పేద,రక్తానికి ఏది రక్ష? భద్రత, వైద్యం,మానం అందరికీ ఒకటే,
-యుక్తాయుక్తులు తెలియని నీవు,కుయుక్తులుతో, -సూక్తులుతో మీరు వేదికలు మీద ఒకదంపుడు ఉపన్యాసాలు,
-ఉప్పు ఎవరో, ఊక ఎవరో, ఊదినప్పుడే తేటతెల్లమగున్,
-కొందరివారిగా ముద్ర కోసం వేట,వర్గపోరాటంలో ఇదొకఆట,
-దోపిడికి మధ్య కుర్చీ, పెద్దపీట,పేకాట, పెనుగులాట, పీకులాట,
-కులటగా చిత్రీకరణ కోసం ఈ గలాటా,మాట,పాటకు దూరంగా వారి నైవాసికత్వం, అమాయకత్వం, మూర్తిమత్వం, వ్యక్తిత్వం,
-పిడివాదంతో దనికవర్గాలు, -సిద్ధాంతికత లేని గోడ మీద పిల్లులు,గోడకు బల్లులు,మంచంలో నల్లులు, సాంబారులో బొద్దింకలు మీ ప్రవృత్తి,
-చీకటి గదిలో నల్లపిల్లి కోసం నా అక్షర పోరాటం,
-శవాల గదిలో పేద దళిత ప్రజల అవయవ దోపిడీ,
-ఇంట్లో పిల్లలు కొనుగోళ్లు నీకు చిల్లర వర్తకం,వారసత్వానికి భానిసవు ,ఆరోజు లేదు అంటరానితనం,
-పిల్లల్ని దత్తత కోసం ఆసుపత్రిలో ఉయ్యాల మార్పిడిలో లేదు అస్పృశ్యత..
-నిమ్న కులాలను ఆయుధంగా అగ్రవర్ణ దురహంకారం వారు చేసే దోపిడీలో లేదా అంటరానితనం
-చతుర్వ్యవస్థ,దేవాలయాలు, వివక్ష వీరి జీవితాలను దుర్భరపరచినది, కలి చివేసింది,
-భారతీయ అంటరానితనం నేరాల చట్టం 1955,ను అనుసరించి,6 నెలలు జైలు శిక్ష, 500 జరిమానా విధింపు,
-అంబేద్కర్,మహాత్మా జ్యోతిరావు పూలే,గాంధీజీ,ఈ దురాచారానికి వ్యతిరేకంగా పోరాడిన సంఘసంస్కర్తలు,
-నేషనల్ కమిషన్ ఫర్ ఎస్.టి.ఎస్. సీ.వారు యువతకు ఆదర్శం ,
-ఆర్టికల్ 17,రాజ్యాంగం నిషేధించింది,
-అందం, రక్తం,ప్రేమకు ,పరువుకు లేని అంటరానితనం, -నీటికి, నేటికి,నివాసానికి,సాంప్రదాయాలకు,పంటకు , నీతికి ఎందుకు అంటరానితనం !
?? అస్పృశ్యత???

-చందు ఆంజనేయులు,



## అపురూపమైన కానుక

ప్రకృతి ఇచ్చిన కానుకలు పచ్చనిచెట్లు,
నదీనదాలు,మానవ సంబంధాలు
అవికావాలి జగతికి కొత్త వెలుగులు
పరిరక్షించాలి పరిపరి విధముల మానవులు
తల్లిదండ్రులకు బిడ్డలు అరుదైన బహుమతి
తల్లిదండ్రులు మనకు దైవ మిచ్చిన బహుమతి
తరతరాల వారసత్వసంస్కృతి మానకొకబహుమతి
ప్రేయసి ప్రియులు ఇచ్చి పుచ్చు కుంటారు బహుమతి
సకల జీవులలో ను మానవ జన్మ ఉన్నత బహుమతి
రాబోవు తరాలకుకావాలి మంచి విలువలే బహుమతి
సమాజనిర్మాణంలో యువత పాల్గొన్న బహుమతి
తల్లిదండ్రులు తమ పిల్లలకు మానవ సంబంధాలు నేర్పిన బహుమతి
గురువులు దేశభక్తి మానవ విలువలు నేర్పితే అదియే బహుమతి.
ప్రయోజకులైన పిల్లలే తల్లి దండ్రులకు బహుమతి
వైవాహికబంధాన వధువు వరునికి బహుమతి
సంసారసాగర మథనానికి పతియేసతికి బహుమతి
తయారీ దారులు నాణ్యమైన సరుకు ఇస్తే అదో బహుమతి
కులమత ద్వేషాలు సమసినపుడేసమాజానికి బహుమతి
వైద్యులు నిస్వార్థ సేవతో భ్రూనహత్యలు విడనాడిన బహుమతి.
విద్యార్థి ప్రగతి గెలుపే గురువుకిచ్చు బహుమతి
ఆటలో గెలుపుకు చిహ్నం బహుమతి
ఎవరికైనా ప్రోత్సాహమే ప్రగతి మార్గ బహుమతి
చదువులోప్రథమస్థానమే విద్యార్థికి బహుమతి
బాలబాలికలకు యోగా ధ్యానమే ఆరోగ్యబహుమతి
సమాజానికి పరిసరాల స్వచ్ఛతే ఒకబహుమతి
స్వచ్ఛరాజకీయాలకు నిస్వార్థ సేవయే ఒకబహుమతి
మనసుగెలిచినవారికి ప్రేమ అనే చిరు నగవుల బహుమతి
కవులకు నిరంతర అభినందనలు బహుమతి
బోసి నవ్వుల బుజ్జయికి చిరు నవ్వులే బహుమతి
నేల తల్లికి ప్రకృతి ఇచ్చే పచ్చ ధనమే బహుమతి
మంచి వాక్కు నడవడిక, సంస్కృతిసంప్రదాయాలను ముందు తరాలకు ఇవ్వడమే నిజబహుమతి.

డాక్టర్ కవికోకిల కొఠారి వేంకటరత్నం.
వి. కోట. చిత్తూరు జిల్లా
9000169823.



# చట్టం సాహితీ లోకం

## జీవ వైవిధ్యం వర్ధిల్లాలి..!




అనేక జీవులు
అద్భుతమైన జీవులు
రకరకాలు
నీటిలో కొన్ని
నేలపై కొన్ని
గాలిలో కొన్ని
అహో!భలే వైవిధ్య భరితం.
ఎన్నో ఏళ్లుగా ప్రపంచాన్ని ఎలాయి
సందడి చేసాయి.
కానీ ఒక్క తెలివి గల క్షిరదం
జీవరాసులను క్షిణింప చేస్తోంది
ఆపదలో నెడుతోంది
అవస్థలు పెడుతోంది
ప్రాణం తీస్తోంది.
ఓ మానవ క్షిరదమా
జీవులను బ్రతుకనివ్వు
నీ స్వార్ధానికి బలి చెయ్యకు
అంతరింపచెయ్యకు.
జీవుల ప్రేమించు
నిత్యం ఆదరించు.
ప్రకృతి నీ రక్షించు
ప్రేమను అందించు.

డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.




# చట్టం సాహితీ లోకం

## పుస్తక పఠనం - మహా జ్ఞానార్జనం

(సీస పద్యం)



జ్ఞాన వృద్ధికి నాంది! సాధకుడుకి నిధి
శోధనా గరిమిది! శుభకరమిది!

మేధస్సు పెంచేది! మేలుగల్గించేది!
శాస్త్ర సారంబిది! సాగర మిది!

చదివించు మధువిది! శాశ్వత కీర్తిది!
విశ్వ రహస్యాల విజ్ఞత యిది

నమ్రత బెంచేది! నవ్య సూత్రంబిది!
ప్రతి యుగానున్నది! పావని మిది

తేటగీతి

పుస్తకమె చదువగ ఘన బుద్ధి దీప్తి!
మస్తకమున పలుకరించు మహిత సూక్తి!
పుస్తకమె ప్రశ్నలకుముక్తి! ప్రజ్ఞ శక్తి!
వాణియే నాల్క వసియించ వరము సుమ్ము!

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
(స్కూల్ అసిస్టెంట్ తెలుగు)
(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా
9703483648

# చట్టం సాహితీ లోకం

## శ్రీరాముడు చిదానంద రూపుడు



శ్రీరాముడు నారాముడు
చిదానంద దాయకుడు
ఘోరాటవి కేగినాడు
కూళల గూల్చిన భీముడు

తండ్రిమాట తలదాలిచి
తాపసితో వెడలినాడు
గాండ్రుమని హూంకరించె
నక్తంచరులను వధించె
తండ్రి జెప్పెనని దలంచి
తాటకను గూల్చినాడు
తీండ్రపు మారీచాదుల
తేకువ వదిలించినాడు

గౌతమర్షి దయిత శాప
కాలదండ మూడ్చినాడు
పాతక విరాధ కబంధుల
శాపము తేల్చినాడు
కాతరులగు బోయని
వానరుల చెలిమి కోరినాడు
నాతి ప్రేమ ఫలములీయ
నానందము మెక్కినాడు

వాలి బలీయుండనని
యవరజుసతి గైకొనగా
కూళయనుచు నధర్మమని
కుజముఛాయ గూల్చినాడు
ఫాలనేత్ర పూజితుడు
పరమహంసలకు ప్రియుడు
కాలమహిమ నెరిగినాడు
పర్శుపాణి నెదిరించెను

వెలగల మాటకు నిజము
నిరూపించ నిలిచినాడు
కలుషిత చిత్తము లేదని
విభీషణుని బ్రోచినాడు
ఇలాతలపు భారము
డించగ నిలపై వెలసినాడు
ఆలినెపము రావణాది
యసురకులము నొంచినాడు

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు::ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956

# చట్టం సాహితీ లోకం

## నేదునూరి మాట

## మార్పు వైపు వేసే అడుగు ప్రగతికి తొలిమెట్టు కావాలి

మనిషి పాత పద్ధతులు
ఆలోచనలు మానాలి
పాత దారుల్లో నడవద్దు
గీసుకున్న గీతల మధ్య
మనిషి జీవితంభందీ కావద్దు

సరికొత్త సాంకేతికతను
ఉపయోగించి ప్రగతిని
సాధించాలి
సరిహద్దులు దాటాలి
సృజన నైపుణ్యంతో
సవాళ్లను ప్రతి సవాళ్లను
అధిగమించాలి

నిన్నటి పాత పద్ధతుల్లో
రేపటి కొత్త విజయాలను
అందుకోలేము
పోటీ ప్రపంచలో శక్తి
యుక్తులను పెంచుకోవాలి

సమకాలీన మార్పులతో
పాటు మన ఆలోచన
వైఖరి మారాలి
ఆధునికతను
అందిపుచ్చుకోవాలి

విప్లవాత్మక ఆలోచనలతోనే
ఆశించిన లక్ష్యాలు
నెరవేరుతాయి
సరికొత్త ప్రయోగాలతో
సాహస కార్యక్రమాలు చేపట్టాలి

అలవాటైన కంఫర్ట్ జోన్
వదలాలి కొత్త ఆలోచన
కొత్త బాట అనుకున్న
గమ్యాన్ని దగ్గరికి చేరుస్తాయి

కొత్త దారిలో ఓటమి ఎదురైన
నిన్ను పడగొట్టలేవు
పాఠాలు నేర్పుతాయి
ఆ పాఠాలే నీకు గుణపాఠాలై
నీభవిష్యత్ జీవితానికి
దశ దిశను నిర్దేశిస్తాయి

కొత్తగా ఆలోచించే మనసే
సృష్టిని సైతం శాసిస్తుంది

సముద్రపు అలలు
కొత్త ఒడ్డును తాకాలని
తపిస్థాయి

విభిన్నంగా ఆలోచించే
ధైర్యమే నిన్ను ప్రపంచం
గుర్తించేట్లు చేస్తుంది

కాలంతో పాటు మనం మారాలి
కొత్త పంథాలో అడుగులు వేస్తే
నువ్వే ఒక కొత్త చరిత్ర అవుతావు

గతాన్ని తలిచి వగిచే కన్న
ప్రస్తుత కార్యాచరణే మిన్న
మన ఆలోచన పంథా మారిన
రోజే మన ఎదుగుదలను
ప్రపంచం గుర్తిస్తుంది

మార్పే వైపు వేసే మన అడుగే
మన ప్రగతికి పురోగతికి
తొలి మెట్టు కావాలి
మారుదాం మార్చుదాం
మానవాభివృద్ధికి
పాటుపడుదాం

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కాలమిస్ట్ రచయిత
ఎన్ ఎస్ ఎస్ మాజీ అధికారి
కరీంనగర్
9440245771



# చట్టం సాహితీ లోకం

## నేను సైతం...



నేను సైతం...
ప్రపంచపు పగుళ్ల గోడలపై
శాంతి పావురాల్ని చిత్రిస్తాను!
రక్తపు చారల మధ్య
రాగాల వర్షం కురిపిస్తాను॥

నేను సైతం...
యుద్ధ యంత్రాల కర్కశ కేకల్లో
మనిషి హృదయ స్వరాన్ని వినిపిస్తాను,
బాంబుల పొగల వెనుక
బాలల నవ్వుల దీపం వెలిగిస్తాను॥

నేను సైతం...
ప్రపంచాభివృద్ధి అనే మహాయజ్ఞంలో
ఒక చెమట చుక్కగా జారిపోతాను,
కూలీల చేతుల్లో శక్తిగా మారుతాను
పేదల పళ్లెంలో అన్నమై పడతాను॥

నేను సైతం...
ప్రపంచక్షేమం కోసం
ప్రతి గుండె గుమ్మాల్ని తట్టుతాను,
కన్నీటి కడలిలో మునిగినవారికి
కరుణా పడవై చేరుతాను॥

నేను సైతం...
ప్రపంచప్రేమ అనే జెండాను
అన్ని దిక్కుల్లో ఎగరవేస్తాను,
జాతి--మత--భాషల గోడల్ని
జ్వాలల్లా కరిగిస్తాను॥

నేను సైతం...
సాహిత్య సముద్రపు అలలపై
అక్షర నౌకగా ప్రయాణిస్తాను,
ప్రపంచసాహితీ పుటల మీద
ప్రజల పలుకులై నిలిచిపోతాను॥


నేను సైతం...
ప్రపంచవీధుల్లో పయనిస్తూ
మనిషి మనిషికీ మధ్య
మమతా వంతెనలు వేస్తాను,
మట్టిలో మగ్గిన ఆశలకు
మళ్లీ రెక్కలు తొడుగుతాను॥

నేను సైతం...
కాలం కదిలే రథచక్రానికి
ఒక చిన్న ఊపిరినైనా అందిస్తాను,
మానవతా మహాగీతంలో
ఒక గర్జనగా మారిపోతాను॥

ఎందుకంటే---
నేను ఒక్కడిని కాదు!
నా వెనుక కోట్ల గుండెలున్నాయి,
నా గొంతులో యుగాల నినాదముంది,
నా అడుగుల్లో భవిష్యత్తు ప్రతిధ్వనిస్తోంది॥

అందుకే---
నేను సైతం...
ఈ విశ్వమానవ యాత్రలో
ఒక విప్లవ జ్యోతినై వెలుగుతాను॥

--- గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం



## తెలుగు వెలుగు కార్యవర్గ సభ్యుల సమావేశం





తేదీ:21-05-2026 నాడు తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, శేర్లింగంపల్లి రచయితల సంఘం, ఎస్. వి. ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో తెలుగు వెలుగు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పి.ఆర్.ఎస్.ఎస్.ఎన్ మూర్తి ఆదేశానుసారం ప్రజా దేవుళ్ళు అనే కవితా సంపుటి సన్నాహక సమావేశం మరియు కార్యవర్గ సభ్యుల సమావేశం ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో,
తెలంగాణా రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పైడి నవనీత రవిందర్ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ట్యాగ్ లైన్ కింగ్ శ్రీ ఆలపాటి,గౌరవ అధ్యక్షులు శ్రీ గంటా మనోహర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి శ్రీ మోటూరి నారాయణ రావు ప్రసంగించి భవిష్యత్తు కార్యాచరణ ,నిర్వహణ , ప్రణాళిక ఎలా ఉండాలో ఈ సభలో చర్చించడం జరిగింది.కార్యక్రమంలో శేరసం ఉపాధ్యక్షులు జె.వి కుమార్ చేపూరి ,శేరసం ప్రధాన కార్యదర్శి రవీంద్రబాబు అరవా, చొప్పదండి రాధ,పోచం సుజాత,గౌడి సరిత, జగదీశ్వరి, మొగిలి మాల వారి వారి అభిప్రాయాలను చాలా చక్కగా, కూలంకుషంగా వ్యక్తం చేసి చక్కటి సలహాలను, సూచనలను ఇచ్చారు.
తర్వాత ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి నారాయణరావు అందరి అభిప్రాయ,సలహా సూచనలను సమీక్షించి, క్షుణ్ణంగా పరిశీలించి తర్వాత నిర్వహించబోయే వార్షికోత్సవానికి మరియు ప్రజా దేవుళు ్ళ కార్యక్రమానికి ఎలాంటి అజెండా రూపొందించుకోవాలి అనే అంశాలను చక్కగా అందరికీ అర్థమయ్యేటట్టుగా వివరించారు.
ఈ కార్యక్రమంను రూపొందించి వెనుక నుండి తన ఆలోచనలతో ముందుకు నడిపిస్తున్న తెలుగు వెలుగు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పి.ఆర్.ఎస్.ఎస్.ఎన్ మూర్తికి అందరూ అభినందనలు తెలియజేశారు.
తదుపరి ఆలయం కమిటి వారు రుచికరమైన పులిహోర ప్రసాదాన్ని అందరికీ పంచిపెట్టారు.







# మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం

## క్లాప్ కొట్టిన తమ్ముడు పవన్ కళ్యాణ్




మెగాస్టార్ చిరంజీవి హీరోగా 158వ చిత్రం గురువారం మొదలైంది. కె.ఎస్.రవీంద్ర (బాబీ కొల్లి) దర్శకత్వంలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై కె. నారాయణ నిర్మిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ క్లాప్ కొట్టారు. చిరంజీవి కుమార్తె సుస్మిత కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు వి.వి.వినాయక్ గౌరవ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసక్తికర విషయాలు చోటు చేసుకున్నాయి. అన్నపూర్ణ స్టూడియోకు చిరంజీవి, తన సోదరుడు పవన్‌కల్యాణ్ ఒకే కారులో వచ్చారు. తదుపరి నాగబాబు జాయిన్ అయ్యారు. ముగ్గురు కలిసి ఒకే సోఫాలో కూర్చుని చక్కగా ముచ్చటించుకున్నారు. చిరంజీవి పక్కన ఉన్నంత సేపు పవన్ ఎంతో వినయంగా ఉన్నారు. ఈ దృశ్యాన్ని చూసి అభిమానులు సంబరపడిపోయారు. చాలాకాలం తర్వాత ముగ్గురు సోదరులను ఒకే వేదికపై చూడటం కనుల విందుగా ఉందంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్‌చరణ్ ఫొటోలను చిత్రించిన పట్టు శాలువాతో చిరంజీవిని సన్మానించింది చిత్ర బృందం. మరో ఆసక్తికర విషయం ఏంటంటే.. పవన్‌కల్యాణ్‌కి భక్తుడైన బండ్ల గణెళిశ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లను చూడగానే పవన్ దగ్గరకు తీసుకుని భుజంపై చేయి వేసి మాట్లాడుతూ లోపలికి తీసుకెళ్లారు. ఆ కాసేపు బండ్ల మొహం హై వోల్టేజ్ బల్బ్‌లా వెలిగిపోయింది. ఎప్పటిలాగే వినయంగా చేతులు కట్టుకుని మాట్లాడారు బండ్ల గణెళిశ్. చిరంజీవి సైతం బండ్లను హత్తుకున్నారు. అభిమానులు మాత్రం 'బండ్లన్నకు ఇవాళ పండగే.. ఆయన అభిమానించే హీరోలతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఈ రోజు ఆయనకు నిద్ర పట్టదేమో' అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనశ్వర రాజన్ కూడా హాజరయ్యారు. ఈ చిత్రంలో ఆమె చిరుకు కుమార్తెగా కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది.





# డ్రాగన్‌కు 64 మిలియన్ల వ్యూస్




పొరపాటున కూడా నా కలలోకి రావొద్దు' అంటూ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఆయన ప్రధాన పాత్రలో ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న చిత్రం 'డ్రాగన్' తారక్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి అప్‌డేట్‌గా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 4 నిమిషాలు ఉన్న ఈ వీడియో సోషల్ మీడియాను షేక్ చేసింది. ఇప్పుడు రికార్డును కూడా నమోదు చేసింది. 24 గంటల్లో 'డ్రాగన్' గ్లింప్స్ 64 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకున్నట్లు టీమ్ తెలిపింది. ఇప్పటివరకూ ఇండియాలో ఏ సినిమా గ్లింప్స్‌నకు ఇన్ని వ్యూస్ రాలేదని వెల్లడించింది. ఇది ఆల్‌టైం రికార్డు అంటూ పోస్టర్ విడుదల చేసింది. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో మరిన్ని రికార్డులు రావడం ఖాయమంటూ ఫ్యాన్స్ భావిస్తున్నారు. తాజాగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఎన్టీఆర్ 'డ్రాగన్'గా రక్తపాతం సృష్టించే శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. విజువల్స్ ప్రత్యేకమైన కథా ప్రపంచాన్ని ఆవిష్కరించాయి. 'కె.జి.ఎఫ్' చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించిన దర్శకుడు ప్రశాంత్‌నీల్ 'సలార్' తర్వాత తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 11న ప్రేక్షకుల ముందుకురానుంది.




## చిరుకు కూతురుగా అనస్వర



చిత్రపరిశ్రమలో ఎప్పుడు ఎవరిని అదృష్టం వరిస్తుందో చెప్పడం చాలా కష్టం. కొంతమందికి వరుస విజయాలు అందుకున్నా కొన్నిసార్లు ఛాన్స్ లు రావు. మరికొంతమందికి ఒక్క సినిమా చేసినా మెగా ఛాన్స్ వచ్చేస్తోంది. తాజాగా మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ రెండో కేటగిరిలో ఉందని చెప్పొచ్చు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్ ను ప్రారంభించిన ఈ బ్యూటీ ప్రస్తుతం స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది. ఛాంపియన్ సినిమాతో అనస్వర తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి మిక్స్డ టాక్ ను అందుకుంది. సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయినా అనస్వర న్యాచురల్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అమ్మడికి టాలీవుడ్ లో మంచి భవిష్యత్ ఉంటుందని జోస్యం కూడా చెప్పారు. ఇప్పుడు ఆ జోస్యం నిజమైంది. ఈ చిన్నది తన రెండో సినిమానే మెగాస్టార్ చిరంజీవితో చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి- బాబీ కొల్లి కాంబోలో వస్తోన్న చిత్రం మెగా 158. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తోన్న ఈ చిత్రం తాజాగా పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈ ప్రారంభోత్సవంలో పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా పాల్గొనడం విశేషం. చిరంజీవిపై చిత్రీకరించిన ప్రారంభ సన్నివేశానికి పవన్ కళ్యాణ్ క్లాప్ కొట్టారు. ఇక ఈ చిత్రంలో అనస్వర ఒక కీలక పాత్రలో నటించబోతోంది. చిరుకు కూతురిగా ఆమె నటిస్తోందని తెలుస్తోంది. మెగాస్టార్ సినిమాలో ఒక చిన్న పాత్ర చేసినా అది ఈ తరం నటీనటులకు అచీవ్ మెంట్ అని చెప్పొచ్చు. ఎన్నోఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్లకు రాని మెగా ఛాన్స్ రెండో సినిమాకే ఈ మలయాళ బ్యూటీకి దక్కడం నిజంగా ఆమె అదృష్టమని నెటిజన్స్ అంటున్నారు. ఏది ఏమైనా అనస్వర నక్కతోక తొక్కింది అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# బాబీ డియోల్ బందర్ మూవీ

బాలీవుడ్ స్టార్ నటుడు బాబీ డియోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ బందర్ . 'యానిమల్' సినిమాతో గ్లోబల్ స్థాయిలో తన పవర్‌ఫుల్ నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్, మరోసారి అంతకు మించిన ఇంటెన్స్ రోల్‌లో ఈ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. బాబీ డియోల్ ఈ సినిమాలో ఓ రాక్ స్టార్‌గా, విలాసవంతమైన జీవితాన్ని గడిపే 'ప్లేబాయ్' పాత్రలో కనిపిస్తున్నాడని తెలుస్తుంది. అయితే,
అంతా సాఫీగా సాగిపోతున్న సమయంలో అతను అనుకోకుండా జైలు పాలు కావాల్సి వస్తుంది. అసలు బాబీ జైలుకు ఎందుకు వెళ్ళాడు? అతనిపై కేసు పెట్టిన ఆ యువతి ఎవరు? అనే ఆసక్తికర అంశాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక ఈ చిత్రంలో బాబీ డియోల్‌తో పాటు సన్యా మల్హోత్రా, సబా ఆజాద్ మరియు సప్నా పబ్బి కీలక పాత్రల్లో మెరుస్తున్నారు. ఈ సినిమాకు అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహిస్తుండగా.. నిఖిల్ ద్వివేది మరియు అనురాగ్ కశ్యప్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అన్ని హంగులతో, హై వోల్టేజ్ డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రం 2026, జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. బాబీ డియోల్ కొత్త మేకోవర్ చూస్తుంటే ఈ సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచడం ఖాయంగా కనిపిస్తోంది.




--------------------


## ఉప్పెనను మించిన ట్విస్ట్ ఉంటుంది

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచారంలో భాగంగా బుచ్చిబాబు, రామ్ చరణ్ కార్ డ్రైవ్ చేస్తూ ఇంటర్వ్యూ నిర్వహించారు. 'మీకు ఇష్టమైన ఎపిసోడ్ ఏది?' అని దర్శకుడు అడగ్గా.. 'దిల్లీ ఎపిసోడ్ చాలా బాగుంటుంది. సినిమాలో నాకు ఇష్టమైన పార్ట్ అది. 'పెద్ది' మొత్తంలో ఎక్కువ మలుపులు ఉండేది ఆ ఎపిసోడ్‌లోనే కదా.. ఉప్పెనలో ట్విస్ట్ కంటే 100రెట్లు ఎక్కువ ఉంటుంది ఆ ఎపిసోడ్ అని చెప్పారు



# చట్టం స్పోర్ట్స్

# గిల్ వైఖరిపై రిషభ్ పంత్ సోదరి తీవ్ర అసంతృప్తి



టీమిండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వైదొలిగిన తర్వాత టెస్టు జట్టు భవిష్యత్తు నాయకుడిగా రిషభ్ పంత్‌ను భావించారు. ఇందులో భాగంగానే అతడికి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. అయితే, అఫ్ఘనిస్థాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం ప్రకటించిన జట్టులో పంత్ స్థానంలో కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్‌గా బీసీసీఐ నియమించింది. కేవలం ఫామ్ లేమి వల్లే పంత్‌ను తొలగించారని భావిస్తున్న తరుణంలో, దీని వెనుక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాజకీయాలు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ వైరల్ అయ్యింది. పంత్ భవిష్యత్తులో తనకు ఎక్కడ పోటీగా మారుతాడోనని, గిల్ కావాలనే వెనుకనుంచి చక్రం తిప్పి వయసు పైబడిన కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్ స్థానంలో కూర్చోబెట్టాడనేది ఆ పోస్ట్ సారాంశం.సాధారణ అభిమానులు చేసే ఇలాంటి ఆరోపణలను అంతా కొట్టిపారేసేవారే, కానీ ఈ వివాదానికి రిషభ్ పంత్ సొంత సోదరి సాక్షి పంత్ తోడవడంతో కథ సరికొత్త మలుపు తిరిగింది. గిల్‌ను విమర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఒక రీల్‌ను సాక్షి పంత్ లైక్ చేయడం సోషల్ మీడియాలో దావానలంలా వ్యాపించింది. పంత్ కుటుంబం కూడా గిల్ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉందనడానికి ఇదే నిదర్శనమని అభిమానులు భావిస్తున్నారు. అయితే ఈ రచ్చపై అటు పంత్ కానీ, ఇటు సాక్షి కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. సాక్షి పంత్ చేసిన ఆ ఒక్క లైక్‌తో సోషల్ మీడియా వేదికగా పంత్, గిల్ అభిమానుల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు ఉన్న పంత్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించడం ముమ్మాటికీ అన్యాయమని కొందరు వాదిస్తుంటే, గత కొంతకాలంగా ఇంగ్లాండ్ పర్యటన మినహా మిగిలిన సిరీస్‌లలో పంత్ ఘోరంగా విఫలమయ్యాడని, అందుకే సెలక్టర్లు సరైన నిర్ణయం తీసుకున్నారని మరికొందరు సమర్థిస్తున్నారు. మరోవైపు గిల్‌ను బద్నాం చేయడానికి కావాలనే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారంటూ గిల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో సంబంధం లేకపోయినప్పటికీ, జూన్ 6 నుంచి చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా అఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం బీసీసీఐ పూర్తిస్థాయి బలమైన జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన దేవదత్ పడిక్కల్‌తో పాటు హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్ వంటి కుర్రాళ్లకు తొలిసారి చోటు దక్కింది. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలకు పనిభారం తగ్గించేందుకు విశ్రాంతి కల్పించారు.మైదానంలో ఆట కంటే కూడా ఇప్పుడు టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ రాజకీయాలు, ఆటగాళ్ల మధ్య విభేదాలు బయటకు రావడం భారత క్రికెట్ ప్రేమికులను ఆందోళనకు గురిచేస్తోంది. కెప్టెన్సీ రేసు కోసం ఆటగాళ్ల మధ్య ఇలాంటి ప్రచ్ఛన్న యుద్ధాలు నడవడం జట్టు సమగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. మరి ఈ వివాదంపై బీసీసీఐ పెద్దలు లేదా సదరు ఆటగాళ్లు స్పందించి చెక్ పెడతారేమో చూడాలి.

# ఒక్క స్థానం కోసం 5 జట్ల మధ్య భీకర పోరు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. లీగ్ దశ 24న ముగుస్తుంది. ఇప్పటి వరకు ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ప్లే ఆఫ్స్ చేరే నాలుగో జట్టు ఏదో తేలాల్సి ఉంది. మిగిలిన ఆ ఒక్క స్థానం కోసం ఏకంగా 5 జట్లు పోటీ పడుతున్నాయి. ప్లే ఆఫ్స్‌లో మిగిలి ఉన్న నాలుగో బెర్త్ కోసం రాజస్తాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య పోటీ నెలకొని ఉంది. లక్నోపై నెగ్గిన రాజస్తాన్ రాయల్స్ 14 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకోగా.. పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు చెరో 12 పాయింట్లతో ఉండగా.. కేకేఆర్ 11 పాయింట్లతో ఉంది.రాజస్తాన్, పంజాబ్, చెన్నై, ఢిల్లీ జట్లకు ఒక్కో మ్యాచ్ మిగిలి ఉండగా.. కేకేఆర్‌కు రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లే ఆఫ్స్‌లో మిగిలి ఉన్న నాలుగో బెర్త్ ఈ ఐదు జట్లలో ఒకదానికి దక్కే ఛాన్స్ ఉంది. అధికారికంగా 5 జట్లు రేసులో ఉన్నా.. ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను బట్టి చూస్తే ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు ఒక జట్టుకే ఎక్కువగా ఉన్నాయి.రాజస్థాన్ రాయల్స్ 14 పాయింట్లతో ప్రస్తుతం 4వ స్థానంలో ఉంది. ఒక మ్యాచ్ మిగిలి ఉంది. ముంబై ఇండియన్స్‌తో మే 24న పోరు ఉంది. ఇందులో నెగ్గితే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా రాజస్తాన్ రాయల్స్ నేరుగా ప్లే ఆఫ్స్ చేరుతుంది. అయితే ముంబైని ఓడించడం అంత సులభం కాదు. ఇక 5వ స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం 13 పాయింట్లతో ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ తన చివరి మ్యాచ్‌ను ఈ నెల 23న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనుంది. ఇందులో నెగ్గితే 15 పాయింట్లకు చేరుకుంటుంది. అప్పుడు చెన్నై, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తమ చివరి మ్యాచ్‌ల్లో నెగ్గినా ప్లే ఆఫ్స్‌కు చేరవు. ఎందుకంటే చెన్నై, ఢిల్లీ జట్లు చివరి మ్యాచ్‌ల్లో నెగ్గితే 14 పాయింట్లకు చేరుకుంటాయి. కానీ, పంజాబ్ ఖాతాలో



15 పాయింట్లు ఉంటాయి.ఇక కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే చివరి రెండు మ్యాచ్‌ల్లో తప్పక నెగ్గాల్సి ఉంది. ముంబైతో ఈ నెల 20న ఆడనుంది. అనంతరం 24న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో కేకేఆర్ నెగ్గాలి. ఒక్క దాంట్లో ఓడినా ప్లే ఆఫ్స్ నుంచి తప్పుకుంటుంది. గెలిచిన తర్వాత కూడా పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూస్తే.. పంజాబ్ కింగ్స్‌కు ప్లే ఆఫ్స్ చేరేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఆ జట్టు లక్నోతో ఆడాల్సి ఉంది. ఇక రాజస్తాన్ రాయల్స్ ముంబైతో.. కేకేఆర్ ముంబై, ఢిల్లీ జట్లతో.. చెన్నై సూపర్ కింగ్స్ గుజరాత్ టైటాన్స్‌లతో ఆడాల్సి ఉంది. పంజాబ్ గెలిస్తే..చెన్నై, ఢిల్లీ జట్లు ఎలిమినేట్ అవుతాయి.

# బంగ్లాదేశ్ చేతిలో పాకిస్తాన్ చిత్తు

పాకిస్తాన్ కు వరుస పరాజయాల బెడద తప్పట్లేదు. బంగ్లాదేశ్ చేతిలో మరోసారి చిత్తు చిత్తుగా ఓడింది. సిల్హెట్ స్టేడియంలో బంగ్లాదేశ్ తో జరిగిన రెండో టెస్టులో 78 పరుగుల తేడాతో పరాజయాన్ని చవి చూసింది. రెండు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్‌ను 0-2 తేడాతో ఓడిపోయింది. బంగ్లాదేశ్ చేతిలో వైట్ వాష్ కు గురైంది. ఈ మ్యాచ్‌లో 437 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక పాకిస్తాన్ 358 పరుగులకే ఆలౌట్ అయింది. ఇది.. ఆతిథ్య జట్టుకు ఘన విజయాన్ని అందించింది.తొలి ఇన్నింగ్ లో బంగ్లాదేశ్ 278 పరుగులకు ఆలౌట్ అయింది. లిట్టన్ దాస్ సెంచరీతో కదం తొక్కాడు. 126 పరుగులు చేశాడు. పాకిస్తాన్ బౌలర్లల్లో ఖుర్రం షెహజాద్- 4, మహ్మద్ అబ్బాస్- 3 వికెట్లతో చెలరేగారు. బౌలర్లు రాణించినా బ్యాటర్లు చేతులెత్తేశారు. తొలి ఇన్నింగ్ లో 232 పరుగులకే చాప చుట్టేసింది పాకిస్తాన్. బాబర్ ఆజమ్ చేసిన 68 పరుగులే టాప్ స్కోర్. లోయర్ ఆర్డర్ బ్యాటర్ సాజిద్ ఖాన్ 38 పరుగులతో ఆదుకోకపోతే మరింత అధ్వాన్నంగా మారేదా జట్టు పరిస్థితి.రెండో ఇన్నింగ్ లో కూడా తన దూకుడు కొనసాగించింది బంగ్లాదేశ్. ఈ ఇన్నింగ్ లో కూడా సెంచరీ నమోదైంది. ముష్ఫికుర్ రహీం 137 పరుగులు బాదాడు. అతనికి తోడుగా ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్- 52, లిట్టన్ దాస్ 69 పరుగులు చేయడంతో బంగ్లాదేశ్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. 390 వద్ద నిలిచింది. మొత్తంగా 437 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ ఇన్నింగ్ పడుతూ లేస్తూ సాగింది. జట్టు స్కోర్ 41 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఓపెనర్లిద్దరూ అవుట్ అయ్యారు. అజాన్ అవైస్- 21, అబ్దుల్లా ఫజల్- 6 పరుగులకు పెవిలియన్ చేరారు.ఆ తర్వాత కేప్టెన్ షాన్ మసూద్- 71, బాబర్ ఆజమ్- 47 పరుగులతో మూడో వికెట్ కు భారీ భాగస్వామ్యాన్ని అందించారు. వీరిద్దరూ అవుట్ అయ్యాక కూడా అదే పోరు కొనసాగింది. లోయర్ మిడిల్ ఆర్డర్ లో సల్మాన్ ఆఘా- 71, వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్- 94 పరుగులతో గెలిపించే ప్రయత్నం చేశారు గానీ మిగిలిన బ్యాటర్ల నుంచి వారికి ఎటువంటి సహకారం అందలేదు. సవూద్ షకీల్- 6, సాజిద్ ఖాన్- 28 పరుగులు



చేయగా.. హసన్ అలీ, ఖుర్రం షెహజాద్ డకౌట్ అయ్యారు. దీంతో 358 పరుగుల వద్ద పాకిస్తాన్ ఇన్నింగ్ చతికిలపడింది. బంగ్లాదేశ్ బౌలర్ తైజుల్ ఇస్లాం.. పాకిస్తాన్ బ్యాటింగ్ ఆర్డర్ నడ్డి విరిచాడు. ఆరు వికెట్లు పడగొట్టి ఆ జట్టు పతనాన్ని శాసించాడు. నహీద్ రానా- 2 వికెట్లు తీసుకోగా.. షోరిఫుల్ ఇస్లాం, మెహదీ హసన్ మిరాజ్ ఒక్కో వికెట్ నేల కూల్చారు.

# రిషభ్ పంత్ నోట బూతు మాటలు



ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ మరో ఓటమిని మూటగట్టుకుంది. ఇప్పటివరకు 13 మ్యాచ్‌లలో తొమ్మిదింటిలో పరాజయం పాలైంది. దీంతో ప్లేఆఫ్స్‌లో చోటు కోల్పోయింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో కొనసాగుతోంది జట్టు. ఇంకో మ్యాచ్ ఆడాల్సి ఉంది. అది లాంఛనప్రాయమే. గెలిచినా, ఓడినా పెద్దగా తేడా ఉండదు. ప్లేఆఫ్స్ కు ఏ రకంగానూ దోహదపడదు. రాజస్థాన్ రాయల్స్ పై భారీ స్కోర్ చేసినప్పటికీ.. జట్టు ఓడిపోవడం కేప్టెన్ రిషభ్ పంత్ కు మింగుడు పడట్లేదు. తీవ్ర అసహనానికి గురయ్యాడు. పోస్ట్ మ్యాచ్ ప్రజంటేషన్ సందర్భంగా మాట తూలాడు. బూతు మాట మాట్లాడు. "ఔవ ఖతీవ ఖ టలిలిలిఱఅస్త్ర స్త్రశీశీస్‌ఘుఎ.." అని వ్యాఖ్యానించాడు. మిగిలిన వాటి కంటే కూడా నిజంగా గొప్ప జట్టు అని ధీమా వ్యక్తం చేశాడు.పంజాబ్ కింగ్స్‌తో జరగనున్న చివరి మ్యాచ్‌పై గురించి అడిగినప్పుడు పాజిటివ్ గా బదులిచ్చాడు పంత్. "మా ప్రస్తుత పరిస్థితి ఎలా ఉన్నా, ఒక జట్టుగా మేము గర్వపడుతున్నాం. మాకున్న టీమ్ ఎలాంటిదో మాకు తెలుసు, మేము కచ్చితంగా గెలవగలమని నమ్మతున్నాం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొని, వ్యక్తిగతంగానూ, జట్టుగానూ మాకు పూర్తి ఆత్మవిశ్వాసం ఉంది. మాకు అనుకూలంగా జరగలేదని అందరికీ తెలుసు, కానీ అది మాది నిజంగా గొప్ప జట్టు అనే నిజాన్ని మార్చదు" అని పంత్ స్పష్టం చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రధాన సమస్య బ్యాటింగే. జట్టు సారథి పంత్ వ్యక్తిగతంగా పేలవమైన సీజన్‌ను ఎదుర్కొన్నాడు. అతను 12 ఇన్నింగ్స్‌లలో ఏడు సార్లు 20 లేదా అంతకంటే తక్కువ స్కోర్లకే పరిమితమయ్యాడు. నికోలస్ పూరన్ వంటి హిట్టర్లు కూడా ఫామ్ కోల్పోయారు. ఇటీవల ఒక సెంచరీ చేసి, రాజస్థాన్ రాయల్స్ పై 96 పరుగుల ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న మిచెల్ మార్ష్ కూడా ఈ ఐపీఎల్ ప్రారంభంలో మందకొడిగానే ఆడాడు. బ్యాటింగ్ వైఫల్యాన్ని జట్టు డైరెక్టర్ టామ్ మూడీ స్వయంగా అంగీకరించాడు. మిడిల్ ఆర్డర్ సరిగా రాణించకపోవడం వల్లే పాయింట్ల పట్టికలో అట్టడుగు భాగంలో కొనసాగుతున్నామని పేర్కొన్నాడు. జట్టు బ్యాటింగ్ వైఫల్యం మొత్తం ప్రదర్శనపై గణనీయమైన ప్రభావం చూపిందని చెప్పాడు.రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు ఫర్వాలేదనిపించినా, బౌలర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. వైభవ్ సూర్యవంశీ 38 బంతుల్లో 93 పరుగులు, యశస్వి జైస్వాల్ 23 బంతుల్లో 43 పరుగులు చేసి లక్నో బౌలర్లను ఉక్కిరిబిక్కిరి చేశారు. 39 బంతుల్లోనే 221 పరుగుల లక్ష్యంలో 75 పరుగులు చేయడంతో రాజస్థాన్ ఓపెనర్లు విజయం దిశగా సాగారు. ఎడమచేతి స్పిన్నర్ షాబాజ్ అహ్మద్‌ను బౌలింగ్ కు దించకపోవడాన్ని పంత్ సమర్థించుకున్నాడు. అది వ్యూహాత్మక నిర్ణయమని వ్యాఖ్యానించాడు. "ఎడమచేతి బ్యాటర్లు ఎక్కువసేపు బ్యాటింగ్ చేస్తున్నారు. అటువంటి సమయంలో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌ను ప్రవేశపెట్టడం నాకు ఇష్టం లేదు, ఎందుకంటే దిగ్వేష్ రాఠీ (4-0-38-0) తుది జట్టులో ఉన్నాడు. రాఠీ జట్టులో ఉన్నప్పుడు షబ్బీ రిస్క్ ఎందుకు తీసుకోవాలి?" అని పేర్కొన్నాడు.

# వైభవ్ పలు రికార్డులు నమోదు



రాజస్థాన్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ మరో సంచలన ఇన్నింగ్స్?తో ట్రెండింగ్?లోకి వచ్చాడు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్?లో 38 బంతుల్లోనే 93 పరుగులు బాది విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ క్రమంలోనే వైభవ్ పలు రికార్డులు నమోదు చేశాడు.అయితే ఐపీఎల్?లో తొలి సీజన్ నుంచి ఆడుతున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు సైతం ఏ ఎడిషన్?లోనూ ఈ ఫీట్ సాధ్యం కాలేదు. ఈ స్టార్ క్రికెటర్లు తమతమ కెరీర్?లో ఐపీఎల్?లో సింగిల్ ఎడిషన్?లో 50 సిక్స్?లు బాదలేదు. కానీ, పట్టుమని పాతిక మ్యాచ్?లు కూడా ఆడని వైభవ్ తన కెరీర్?లో రెండో సీజన్?లోనే ఈ ఆరుదైన ఫీట్ సాధించాడు. ప్రస్తుత ఎడిషన్?లో వైభవ్ తాజా మ్యాచ్?తో 500 పరుగుల మార్క్ దాటేశాడు. ఇప్పటిదాకా 13 మ్యాచ్?ల్లో 579 పరుగులు చేసిన అతడు టాప్?లో కొనసాగుతున్నాడు. దీంతో ప్రపంచంలోని ఏ టీ20 లీగ్?లో అయినా 500ం పరుగుల మార్క్ టచ్ చేసిన అతిచిన్న వయసున్న క్రికెటర్?గా రికార్డ్ కొట్టాడు. ఇది ఐపీఎలే కాదు, వరల్డ్ రికార్డ్ కూడా. ప్రస్తుతం అతడి వయసు 15ఏళ్లు. ఈ సీజన్?లో వైభవ్ క్రీజులోవచ్చుడంటే చాలు ఫోర్లు, సిక్సలతో తొలి ఓవర్ నుంచే బాదడం షురూ చేస్తున్నాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్ట్రైక్ రేట్?తో 500ం పరుగులు చేసిన రికార్డు కొట్టాడు. ప్రస్తుతం అతడి స్ట్రైక్ రేట్ 233గా ఉంది. ఇదివరకు ఈ రికార్డు కోల్?కతా నైట్?రైడర్స్ ఆండ్రీ రస్సెల్ 205 (2019 లో) స్ట్రైక్ రేట్? పేరిట ఉండేది. ఈ లిస్ట్?లో వరుసగా అభిషేక్ శర్మ 202, నికోలస్ పూరణ్ 196 (2025లో), ట్రావిస్ హెడ్ (2024లో) 192 స్ట్రైక్ రేట్?తో ఉన్నారు 13 మ్యాచ్?ల్లో వైభవ్ 579 పరుగులు చేశాడు. ఇందులో 50 ఫోర్లు, 53 సిక్స్?లు ఉండడం విశేషం. అంటే బౌండరీలతోనే వైభవ్? 518 రన్స్ సాధించడన్నమాట! ఈ సీజన్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా వైభవ్ టాప్?లో కొనసాగుతున్నాడు. ఆరెంజ్ క్యాప్ ప్రస్తుతం అతడి దగ్గరే ఉంది.అంతర్జాతీయ క్రికెట్?లో అరంగేట్రం చేయకముందే ఐపీఎల్?లో అత్యధిక పరుగులు బాదిన మూడో అన్?క్యాప్డ్? బ్యాటర్?గా వైభవ్ కొనసాగుతున్నాడు. ఈ ఇన్నింగ్స్?తో రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ (573 రన్స్, 2024లో)?ను అధిగమించాడు. కాగా ఈ లిస్ట్?లో రాజస్థాన్ యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ టాప్?లో ఉన్నాడు. అతడు 2023లో రాజస్థాన్ తరఫున 625 పరుగులు చేశాడు. జైస్వాల్ తర్వాత రెండో స్థానంలో షాన్ మార్ష్ ఉన్నాడు. మార్ష్ 2018లో పంజాబ్ కింగ్స్ తరఫున 616 పరుగులు సాధించాడు. అయితే రాజస్థాన్ ఇంకో మ్యాచ్ ఆడాల్సి ఉంది. అలాగే ప్లేఆఫ్స్?కు క్వాలిఫై అయితే అక్కడా ఇంకో రెండు, మూడు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉంటుంది. అందుకే ఈ జైస్వాల్ రికార్డు ఈ సీజన్?లోనే బ్రేక్ అయినా ఆశ్చర్యం లేదు!

# కోహ్లీని చూసి నేర్చుకోండి..

## ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ జరుగుతున్న సమయంలో క్రికెటర్లు సోషల్ మీడియా యాక్టివిటీస్ కంటే కూడా ఆన్-ఫీల్డ్ పర్ఫార్మెన్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. ఆటగాళ్లు రీల్స్ చేయడం, బిహైండ్ ది సీన్స్ కంటెంట్ తయారు చేయడంలో సమయాన్ని వృథా చేయకుండా క్రికెట్ పైనే పూర్తిగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఆధునిక క్రీడల్లో సోషల్ మీడియా అనేది ఒక ముఖ్యమైన భాగంగా మారినప్పటికీ, ఐపీఎల్ లాంటి పెద్ద టోర్నమెంట్లలో అది ఆటగాళ్లకు ఒక డిస్ట్రాక్షన్‌గా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని ధుమాల్ నొక్కి చెప్పారు. ఈ మేరకు ఆయన ఆటగాళ్ల ప్రవర్తనపై కొన్ని కీలక మార్గదర్శకాలను పంచుకున్నారు. తాజాగా ఒక వార్తా సంస్థతో మాట్లాడిన ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఈ సందర్భంగా ఒక పర్ఫెక్ట్ ఉదాహరణగా పేర్కొన్నారు. విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నప్పటికీ, ఆయన మైదానంలో ఉన్నప్పుడు కేవలం ఆటపైనే వంద శాతం ఫోకస్ పెడతారని గుర్తు చేశారు. కోహ్లీ తన అద్భుతమైన ప్రదర్శనల ద్వారానే ఎప్పుడూ రిజల్ట్స్ సాధించాడని, సోషల్ మీడియా రీల్స్ ద్వారా కాదని ఆయన స్పష్టం చేశారు. క్రికెటర్లు రీల్స్ లాంటి వర్చువల్ విషయాల కంటే రియాలిటీ పైనే ఫోకస్ పెట్టాలని హితవు పలికారు. టోర్నమెంట్ జరుగుతున్నంత కాలం ఆటగాళ్లు ఇలాంటి రీల్స్ చేయడానికి దూరంగా ఉండటమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్ లో క్రికెటర్ల సోషల్ మీడియా యాక్టివిటీస్ పై తీవ్రమైన చర్చ జరుగుతున్న నేపథ్యంలో చైర్మన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల పంజాబ్ కింగ్స్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తోటి ఆటగాళ్లతో చేసిన బిహైండ్ ది సీన్స్ వ్లాగింగ్ కంటెంట్ పై బీసీసీఐ ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో అర్ష్‌దీప్ తీసిన ఒక ట్రావెల్ వ్లాగ్ లో సహచర ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ వేపింగ్ చేస్తూ కనిపించడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. తీవ్ర వివాదానికి దారితీసిన ఆ క్లిప్‌ను ఆ తర్వాత ఒరిజినల్ వీడియో నుండి ఎడిట్ చేసి తొలగించారు. మరో ఘటనలో స్నాప్‌చాట్ లో పోస్ట్ చేసిన ఒక వీడియోలో తిలక్ వర్మను ఉద్దేశించి అర్ష్‌దీప్ చేసిన కొన్ని కామెంట్లు కూడా నెటిజన్ల నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. వరుస సోషల్ మీడియా వివాదాలు ఐపీఎల్ సీజన్ లో ఆటగాళ్ల ఆన్‌లైన్ ప్రవర్తనపై మళ్లీ అందరి దృష్టి పడేలా చేశాయి. ఇలాంటి సంఘటనలను అరికట్టడానికి ఈ నెల ప్రారంభంలోనే బీసీసీఐ అన్ని 10 ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కొత్త ఆపరేషనల్, సెక్యూరిటీ గైడ్‌లైన్స్‌ను పంపించింది. ఈ అడ్వైజరీలో ఆటగాళ్ల సోషల్ మీడియా ప్రవర్తన, యాంటీ కరప్షన్ ప్రోటోకాల్స్, హోటళ్లు అలాగే విమాన ప్రయాణాల్లో స్మోకింగ్ మరియు వేపింగ్ లపై ఉన్న నిషేధాల గురించి స్పష్టంగా పేర్కొన్నారు. టోర్నమెంట్ సమయంలో ఆటగాళ్ల క్రమశిక్షణను కాపాడటానికి ఫ్రాంచైజీలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బోర్డు సూచించింది. ఇకనైనా ప్లేయర్స్ సోషల్ మీడియాను పక్కన పెట్టి కేవలం క్రికెట్ పైనే దృష్టి పెడతారని యాజమాన్యం భావిస్తోంది.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999